

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 22, అక్టోబర్ 2026 16 పేజీలు



అధికారుల అండ.. డ్రైవర్ల దండా!

ఎక్సైజ్ శాఖలో మందు.. మాంసం వసూళ్ల పర్వం

విలేకరులు, ప్రజాప్రతినిధుల పేరుతో వైన్స్‌ల నుంచి మద్యం బాటిళ్ల దందా..!

వాటాలు అందిన వారు సైలెంట్... దక్కని వారి అసంతృప్తి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజూరాబాద్, జమ్మికుంట ఎక్సైజ్ సర్కిల్ల పరిధిలోని ఇల్లంతకుంట, వీణవంక, సైదాపూర్, శంకరపట్నం ఎక్సైజ్ శాఖ అధికారుల తీరు దసరా పండుగ సందర్భంగా తీవ్ర వివాదాస్పదంగా మారింది. అక్రమాలను అరికట్టాల్సిన అధికారులే వసూళ్ల పర్వానికి తెరలేపారు. అధికారుల డ్రైవర్లు సంవత్సరాల తరబడి ఒకే దగ్గర ఉండిపోవడంతో ఎక్సైజ్ డ్రైవర్లు చెలరేగిపోతున్నారు. మద్యం బాటిళ్లు మొదలుకొని.. గ్రామాల్లో పెద్ద పెద్ద బెల్ట్ షాప్ యజమానుల వద్ద నుండి గొర్రెలు, మేకల వరకు ఏదీ వదలకుండా దౌర్జన్యంగా మామూళ్లు దండుకున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. అధికారుల కనుసన్నల్లో డ్రైవర్ల రాజ్యాంగం నడుస్తుండటంతో ఎక్సైజ్ శాఖ తీవ్ర అభాసుపాలవుతోంది.

పేజీ 2



2లో

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు వెలకట్టలేనివి: కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు.విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. బుధవారం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ప్లాగ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు.

రెండున్నరేళ్లలో శ్రీవారి ఆలయ నిర్మాణం పూర్తి

పద్మనగర్‌లో టీటీడీ ఆధ్వర్యంలో పనులు. నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



2లో

పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని



2లో

కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్స వం సందర్భంగా బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం అడిషనల్ డీసీపీ వెంకటరమణ విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల నామావళిని చదివి వినిపించి గౌరవ వందనం సమర్పించారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

వారి సేవలు స్ఫూర్తిదాయకం: కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్స వం సందర్భంగా బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అడిషనల్ డీసీపీ వెంకటరమణ విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల నామావళిని చదివి వినిపించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. జిల్లా యంత్రాంగానికి పోలీస్ శాఖ వెన్నెముక వంటిదని, శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు, వారి పిల్లల విద్యాభివృద్ధి, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, దేశ సమగ్రత, అంతర్గత భద్రత, ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అమరవీరుల త్యాగాలు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు అంకితభావంతో సేవలందించడమే వారికి అందించే



నిజమైన నివాళి అని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని పేర్కొన్నారు.అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం వారికి అందాల్సిన నష్టపరిహారాలను పూర్తి స్థాయిలో అందేలా చూస్తామన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 21 నుంచి 31 వరకు కమిషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, లఘు చిత్రాల పోటీలు, విద్యార్థులు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొని పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు

అధికారుల అండ.. డ్రైవర్ల దందా!

ఎక్సైజ్ శాఖలో మందు.. మాంసం వసూళ్ల పర్వం

విలేకరులు, ప్రజాప్రతినిధుల పేరుతో వైన్స్‌ల నుంచి మద్యం బాటిళ్ల దందా..!

వాటాలు అందిన వారు సైలెంట్... దక్కని వారి అసంతృప్తి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజూరాబాద్, జమ్మికుంట ఎక్సైజ్ సర్కిల్ల పరిధిలోని ఇల్లంతకుంట, వీణవంక, సైదాపూర్, శంకరపట్నం ఎక్సైజ్ శాఖ అధికారుల తీరు దసరా పండుగ సందర్భంగా తీవ్ర వివాదాస్పదంగా మారింది. అక్రమాలను అరికట్టాల్సిన అధికారులే వసూళ్ల పర్వానికి తెరలేపారు. అధికారుల డ్రైవర్ల సంపత్సరాల తరబడి ఒకే దగ్గర ఉండిపోవడంతో ఎక్సైజ్ డ్రైవర్లు చెలరేగిపోతున్నారు. మద్యం బాటిళ్ల మొదలుకొని.. గ్రామాల్లో పెద్ద పెద్ద బెల్ట్ షాప్ యజమానుల వద్ద నుండి గొర్రెలు, మేకల వరకు ఏదీ వదలకుండా దౌర్జన్యంగా మామూళ్లు దండుకున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. అధికారుల కనుసన్నల్లో డ్రైవర్ల రాజ్యాంగం నడుస్తుండటంతో ఎక్సైజ్ శాఖ తీవ్ర అభాసుపాలవుతోంది.

విలేకరులు, ప్రజాప్రతినిధుల పేరుతో బాటిళ్ల దందా...

హుజూరాబాద్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని హుజూరాబాద్, సైదాపూర్, శంకరపట్నం మండలాల్లో 17 వైన్ షాపులు, 3 బార్లు ఉండగా.. జమ్మికుంట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో 14 వైన్ షాపులు, 3 బార్లు కొనసాగుతున్నాయి. అయితే ఎక్సైజ్ సిబ్బంది తనిఖీల ముసుగులో విలేకరులకు, ప్రజా ప్రతినిధులకు దసరా పండుగ కానుక బాటిళ్ల పంపిణీ కోసం ఒక్కొక్క షాప్ నుండి 12 ఫుల్ బాటిళ్లు, చేతు ఖర్చు కోసం వేలాది రూపాలయలు, సేకరించిన బాటిళ్లను అందరికీ పంపిణీ చేయకుండా తమకు అనుకూలమైన కొందరికే పంపిణీ చేసి పక్షపాతంగా వ్యవహరించడంతో అసలు బాగోతం బాజారున పడింది. ఎక్సైజ్ అధికారులు ఈ వ్యవహారంలో ఎవరి ఆదేశాలతో బాటిళ్ల వసూలు చేశారు....? ఎవరెవ రికి పంచారు...? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. యూనియన్ల పేరు చెప్పి అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేయడం గమనార్హం. వాటాలు అందిన వారు సైలెంట్ గా ఉండి, దక్కని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

మందుతో పాటు మటన్ కూడా....

మద్యం బాటిళ్లతో పాటు గొర్రెలు, మేకలను బెల్ట్ షాప్ ఓనర్ ల నుండి వసూలు చేసుకొని వారే కోసుకుని కుప్పలు పంచుకుంట్ల ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి. ఈ మందు, మటన్ పంపిణీలో "వాటాలు అంది కడుపు నిండిన వాళ్లు సైలెంట్ గా ఉంటే.. వాటా దక్కని వాళ్లు మాత్రం మాకు రాలేదని బహిరంగంగానే వాపోతుండటం" ఎక్సైజ్ శాఖలో జరుగుతున్న పంపకాల బాగోతాన్ని బట్టబయలు చేస్తోంది.

గల్లీకో బెల్టు షాపు.. ఏవీ చర్యలు...?

వసూళ్లపై ఉన్న శ్రద్ధ అధికారులకు అక్రమ మద్యం అరికట్టడంపై లేదు. గల్లీకో బెల్టు షాపు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కనీసం గాంధీ జయంతి (డ్రై డే) రోజున ఒక బెల్టు షాపులో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా ఎక్సైజ్ అధికారులు కనీస చర్యలు తీసుకోలేదు. అధికారుల తీరు చూస్తుంటే అక్రమ విక్రయదారులకు, బెల్టు షాపుల నిర్వాహకులకు వీరే అండగా నిలుస్తున్నారనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.

ఉన్నతాధికారులు స్పందించాలి...!

ఒకవైపు విలేకరులు, ప్రజాప్రతినిధుల పేరుతో బాటిళ్ల వసూళ్లు, మరోవైపు గొర్రెలు, మేకల దందా, ఇంకోవైపు బెల్టు షాపులపై చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది తీరుపై కరీంనగర్ జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ రెండు సర్కళ్ల పరిధిలో అధికారుల అండతో నడుస్తున్న ఈ ఖిడ్రైవర్ల దందాఖిపై సమగ్ర విచారణ న్యాయ విచారణ జరిపి, విధుల్లో నిర్లక్ష్యం వహించి వసూళ్లకు పాల్పడుతున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలను నిలువరించాల్సిన వారే ఆరోపణల్లో కూరుకుపోవడంపై తక్షణమే విచారణ జరగాలి. లేకుంటే ఎక్సైజ్ శాఖపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

రెండున్నరేళ్లలో శ్రీవారి ఆలయ నిర్మాణం పూర్తి

పద్మనగర్‌లో టీటీడీ ఆధ్వర్యంలో పనులు.

నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్.

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు కరీంనగర్ నగరంలోని పద్మనగర్‌లో ప్రారంభమయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ఆలయ నిర్మాణ పనులను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నేడు పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఆలయ నిర్మాణం ఏ విధంగా కొనసాగుతోంది, ఇప్పటివరకు ఎంతమేర పనులు పూర్తయ్యాయి, తదుపరి చేపట్టనున్న పనులు ఏమిటి.అనే అంశాలపై కాంట్రాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణం జరుగుతున్న తీరును నిశితంగా గమనించారు.ఆలయ నిర్మాణానికి సంబంధించిన వివిధ అంశాలపై కాంట్రాక్టర్లతో చర్చించారు.పనుల పురోగతి, నిర్మాణానికి పట్టే సమయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులు ప్రణాళిక ప్రకారం కొనసాగుతున్న తీరును పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను కాంట్రాక్టర్లు ఆయనకు వివరించారు.రెండున్నరేళ్లలో పూర్తి చేస్తాంపద్మనగర్‌లో నిర్మిస్తున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణాన్ని మరో రెండున్నరేళ్లలో పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు గంగుల కమలాకర్‌కు వివరించారు.నిర్ణీత గడువులోగా ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసేలా పనులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కొత్తపల్లి బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతినాయక్, స్థానిక కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్‌రావు, బోనాల శ్రీకాంత్,మాజీ ఎంపీటీసీ ఒళ్లాల మల్లేశం, దుర్వెడ్ మాజీ ఉపసర్పంచ్ శుంకిశాల సంపత్‌రావు, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, నాయకులు నూతి చందు, నూతి వెంకటేష్, కర్రె అనిల్, మంద రాజమల్లు, ఆరె రవిగౌడ్, ఆకుల కిరణ్, శ్రావణ్, దుర్గం మురళి తదితరులు పాల్గొన్నారు.



పోలీసు అమరవీరుల
త్యాగాలు చిరస్మరణీయం

ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు వెలకట్టలేనివి: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు.విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. బుధవారం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణ లోని పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్,పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలకు భద్రత కల్పించడం, సమాజంలో శాంతిభద్రతలను కాపాడటం, విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, కుటుంబాలకు దూరంగా ఉంటూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు అభినందనీయమని తెలిపారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసు శాఖ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలకు సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలని పేర్కొన్నారు. దేశ రక్షణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. విధి నిర్వహణలో ధైర్యం, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో పనిచేయడం ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది కర్తవ్యమని తెలిపారు.ప్రజల ఆస్తులు, ప్రాణాలను రక్షించడం, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అరికట్టడం, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యతలని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా పోలీసు శాఖను సంప్రదించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సత్వర న్యాయం, సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. పోలీసు శాఖపై ప్రజలకు నమ్మకం మరింత పెరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని కోరారు.పోలీసు అమరవీరుల ఆశయాలు, త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, వారి సేవలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ ప్రజల రక్షణ కోసం అంకిత భావంతో పనిచేయడమే వారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమము అనంతరం పోలీసు కుటుంబ సభ్యులకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది మరియు అమర వీర పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





స్కూటీని తప్పించబోయి మూలమలుపు వద్ద చెట్టును ఢీకొన్న కారు

పెద్దపల్లి మండలం రాంపల్లి శివారులో రోడ్డు ప్రమాదం.. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురికి తీవ్ర గాయాలు







పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. రాంపల్లి గ్రామంలోని ఓ మూలమలుపు వద్ద అకస్మాత్తుగా ఎదురైన స్కూటీని తప్పించబోయిన కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పెద్దపల్లి ఎస్సై మధుకర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన ఒకే కుటుంబ సభ్యులు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి కారులో తమ స్వస్థలానికి బయలుదేరారు. ఈ క్రమంలో పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామ శివారులోని మూలమలుపు వద్దకు చేరుకోగానే అకస్మాత్తుగా స్కూటీ ఎదురుకావడంతో దానిని తప్పించే ప్రయత్నంలో కారు అదుపుతప్పి చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద సమయంలో కారులో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. కారు చెట్టును ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న వారిలో ఆరుగురికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యంప్రమాదంలో గాయపడిన వారిని తొలుత పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక వైద్యం అందించిన అనంతరం, మెరుగైన వైద్య సేవల నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై మధుకర్ వెల్లడించారు. గాయపడిన వారిలో రాజేశ్వర్ రావు, కిష్టయ్య తదితరులు ఉన్నట్లు తెలిసింది. మిగతా క్షతగాత్రుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ప్రమాదంపై పోలీసుల దర్యాప్తురాంపల్లి గ్రామ శివారులోని మూలమలుపు వద్ద ప్రమాదం జరగడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తూ దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై మధుకర్ తెలిపారు. మూలమలుపుల వద్ద వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుంటూ అప్రమత్తంగా ప్రయాణించాలని, ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు.

చెడుపై మంచి సాధించిన విజయమే.. దసరా వేడుకలు..

సబ్ డివిజన్ పరిధిలో సంబారన్నంటిన సంబరాలు...

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ గడ్డ.. పండుగలకు, పబ్బాలకు ప్రకృతి ప్రసాదించే సంస్కృతికి ప్రతిబింబమని, బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఎక్కడెక్కడో సుదూర ప్రాంతాల నుండి పుట్టినిళ్లకు చేరుకుని, నాలుగు రోజుల పాటు ఒకరినొకరు కలుసుకుని, ఆప్యాయతలు, అనురాగాలు పంచుకుంటారని, పాత తీపి జ్ఞాపకాలను నెమరవేసుకుంటారని, ఈ విజయదశమి (దసరా) పండుగ వేడుకలు అందరి కుటుంబాలలో వెలుగులు నింపుతాయని హుజూరాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్‌లు అన్నారు. మంగళవారం రాత్రి జమ్మికుంట, హుజూరాబాద్, వీణవంక మండల కేంద్రాలలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సతీసమేతంగా హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)లు, రెండు మున్సిపాలిటీలలోని సిబ్బంది ఏర్పాటు చేసిన విజయదశమి ప్రత్యేక పూజల్లో కౌశిక్‌రెడ్డి ఆయన సతీమణి శాలినిరెడ్డి, కూతురు శ్రీనికతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇది ఇలా ఉండగా.. జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం, శ్రీ వెంకటేశ్వర ఆలయం, శ్రీ లక్ష్మిగణపతి శిరిడి సాయిబాబా ఆలయంలో ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయంలో ఆలయ కమిటీలు ఏర్పాటు చేసిన ప్రత్యేక జమ్మిపూజల్లో జమ్మికుంట, హుజూరాబాద్ పట్టణాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో, వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కా జితేందర్ గుప్తా ఆధ్వర్యంలో, ఇల్లందకుంట సీతారామ చంద్రస్వామి ఆలయం, కొత్తపల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు ఉదయం 9గంటల ప్రాంతంలోనే శమి పూజలు నిర్వహించారు. ఇల్లదంటకుంట ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సరితా మల్లారెడ్డి, కరీంనగర్ జిల్లా కాటన్ మిల్లర్స్ అధ్యక్షులు బచ్చు భాస్కర్, ప్రముఖ వ్యాపారులు బచ్చు వీరలింగం, ఆలయ కమిటీ చైర్మన్‌లు ప్రత్యేక జమ్మి పూజలు నిర్వహించి, కుష్మాండాలను అమ్మవారికి బలిగా ఇచ్చారు. అనంతరం రావణసురుని నిలువెత్తు విగ్రహానికి రాముని బాణం ఎక్కుపెట్టి ఒక్క బస్మిపటలం చేసారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి ప్రత్యేకంగా హాజరయ్యారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్వగ్రామం వీణవంక మండల కేంద్రం, హుజూరాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శమి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తరతరాలుగా తెలంగాణ ప్రాంతంలో పండుగలను అత్యంత భక్తిశ్రద్ధలతో, సాం ప్రదాయబద్ధంగా జరుపుకుంటారని అనాదిగా వస్తున్న ఆచారమని, చెడును ఎదురించి, బస్మిపటలం చేయడానికి ఈ విజయదశమి పర్వదినం ఒక పవిత్రమైన వేడుక అని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. అనాడు పాండువులు అజ్ఞాత అరణ్యవాసాలకు వెళ్లిపోయేముందు వారి వద్ద ఉన్న ఆయుధాలను జమ్మి చెట్టుపై భద్రపర్చి వనవాసం అయిపోయిన అనంతరం తిరిగివచ్చి, ఆయుధాలను తీసి శుభ్రపర్చి దుష్టులను సంహరించడానికి చేసిన విజయపొరాటం ఈ విజయదశమి వేడుకలని కౌశిక్‌రెడ్డి, ప్రణవ్ బాబులు కొనియాడారు. అంతకుముందు నాయకులు ఏర్పాటు చేసిన శమి పూజల్లో పాల్గొని, ఆశేశంగా తరలివచ్చిన పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి సీనియర్ నాయకులతో పాటు అశేశ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

నవరాత్రులు ముగిసాయి.. నిమజ్జనాలు జరిగాయి...

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో మంగళవారం మధ్యాహ్నం అర్ధరాత్రి వరకు నవరాత్రులు పట్టణాలతో పాటు గ్రామాలలో నవదుర్గలుగా వివిధ రూపాలుగా నిత్య పూజలు అందుకున్న కనుకదుర్గ అమ్మవారు నవరాత్రి గడియలు ముగిసిపోవడంతో దసరా (విజయదశమి) పర్వదినాన అమ్మవార్లను ప్రతిష్టించిన ఉత్సవ కమిటీల వారు అంగరంగ వైభవంగా వాహనాలపై ఘనంగా అలంకరణలు చేసి అమ్మవార్లను బాజాబంజత్రీలతో, డిజె మైక్ సిస్టాలతో ఆట, పాటలతో అంగరంగ వైభవంగా బాణసంచా పేలుస్తూ అటు పట్టణాలలో, ఇటు గ్రామాలలో చెరువులలో, కుంటలలో వాగులలో అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేసారు. ఎక్కడ చూసిన దసరా పర్వదినం సందర్భంగా అర్ధరాత్రి నుండి ఆలయాలలో వద్ద ఆటు వాహనాల పూజలు, ఇటు గొర్రెలు, మేకలను బలిస్తూ పండగను ఘనంగా జరుపుకున్నారు. మధ్యాహ్నం బయలుదేరిన అమ్మవారి ఊరేగింపు రథాలు జమ్మికుంట, హుజూరాబాద్ పట్టణాలలో మరింత ఘనంగా జరుపుకున్నారు. వెళ్లిరా.. దుర్గమ్మ తల్లి.. మళ్లి రావమ్మా.. అంటూ భక్తులు వేడుకుంటూ గంగమ్మ ఓడిలో అమ్మ దుర్గమ్మను నిమజ్జనం చేసారు. ఈ నవరాత్రులలో సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు చేసారు. దసరా సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.







నేరాలు-దారుణాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దసరా పండుగ పూట విషాదం



రామగిరి ప్రభాతవార్త కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామానికి చెందిన నంది సంతోష్ (25) అనే యువకుడు మంగళవారం దసరా పండుగ రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి మంథని ప్రధాన రహదారి పై మంగళవారం సాయంత్రం సమయంలో సెంటినరి కాలనీ వైపు వెళ్తున్న కారు ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న నంది సంతోష్ తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం పెద్దపల్లిలోని ఓ ఆసుపత్రికీ తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంతోష్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పండుగ రోజు జరిగిన ఈ ప్రమాదం సదరు బాధిత కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. ఈ మేరకు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సారెస్పీ సబ్ కెనాల్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం



ఇబ్రహీంపట్నం ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదూర్ గ్రామ శివారులో గల ఎస్సారెస్పీ సబ్ కెనాల్ నీటి ప్రవాహంలో ఒక గుర్తుతెలియని మహిళ మృత దేహం కొట్టుకొచ్చినదనీ అట్టి మహిళా మృతదేహంపై ఎరుపు రంగు జాకెట్టు ఎరుపు పసుపు రంగు పూలతో కూడిన చీర కలవని, మృతదేహం వయస్సు అంచనా దాదాపుగా 40 నుంచి 45 సంవత్సరాలు వరకు ఉండవచ్చని పై ఫోటోలో గల మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కి సంబంధించిన క్రింది నెంబర్లకు 8712656795, 8712524862 సమాచారం ఇవ్వాలని ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తెలియజేశారు.

మద్యానికి బానిసై

ఉరివేసుకొని ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన నైథం సురేష్ (23) మద్యానికి బానిసై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ ఐ ఎన్.రవికుమార్ తెలిపారు. పెయింటింగ్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్న సురేష్ కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడని తెలిపారు. మద్యం మత్తులో అసాధారణంగా ప్రవర్తిస్తూ, తాను చనిపోతానని తరుచూ చెప్పేవాడని, గతంలో చేతిపై గాయాలు చేసుకునే ప్రయత్నం చేయగా, కుటుంబ సభ్యులు అడ్డుకున్నారని తెలిపారు. ఈ నెల 19న మద్యం సేవించి ఇంటికి వచ్చిన సురేష్, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి నిద్రపోయాడని, 20న ఉదయం కుటుంబ సభ్యులు నిద్రలేచి చూడగా, ఇంటిలోని గది పైకప్పుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ మేరకు మృతుని తండ్రి శంకర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఎన్.రవికుమార్ తెలిపారు.

సోషల్ మీడియా వినియోగంలో మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలి

పిల్లల ఫోన్ వినియోగంపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలి

మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి సూచన..

దాండియా పోటీల్లో ఆకట్టుకున్న తేలు నితీష



భీమారం, ప్రభాతవార్త:

సోషల్ మీడియా వినియోగంలో మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లల మొబైల్ ఫోన్ వినియోగం, స్నేహాలు, రోజువారీ ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి సూచించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ద్వారా మోసాలకు గురికాకుండా వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యమివ్వాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు మార్గనిర్దేశం చేయాలని అన్నారు. భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో శ్రీ మాత సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం మహిళలు, బాలికలకు నిర్వహించిన దాండియా పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు, యువతులు సోషల్ మీడియాలో ఫొటోలు, ప్రొఫైల్ చిత్రాలు, వ్యక్తిగత వివరాలను పంచుకునే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్సై సూచించారు. అపరిచిత వ్యక్తుల అభ్యర్థనలు, అనుమానాస్పద సందేశాలు, లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. షాపింగ్ మాల్స్‌లో బహుమతులు ఇస్తామనే పేరుతో వ్యక్తిగత వివరాలు అడిగినా, ఉచిత ఆఫర్ల పేరుతో సమాచారం సేకరించే ప్రయత్నం జరిగినా వెంటనే నమ్మవద్దని సూచించారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలను ఇతరులకు వెల్లడించ కూడదని, అనుమానాస్పద ఆఫర్లను అధికారిక మార్గాల ద్వారా నిర్ధారించుకోవాలని స్పష్టం చేశారు. పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారు, ఫోన్‌లో ఎలాంటి వీడియోలు చూస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు, వారి రోజువారీ అలవాట్లు ఎలా ఉన్నాయి అనే విషయాలను తల్లిదండ్రులు గమనించాలని శ్రీధర్ రెడ్డి సూచించారు. పిల్లలు రాత్రివేళల్లో ఆలస్యంగా ఇంటికి రావడం, ప్రవర్తనలో మార్పులు కనిపించడం వంటి అంశాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. యువత మద్యపానం, గంజాయి వంటి మత్తు పదార్థాల వ్యసనాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు ముందుగానే అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పిల్లలపై కేవలం ఆంక్షలు విధించడం కాకుండా, వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని, మంచి చెడులను వివరించి సరైన మార్గంలో నడిపించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు తగిన సమయం కేటాయిస్తూ వారి స్నేహాలు, అలవాట్లు, ఆలోచనా విధానంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కుటుంబంలో తల్లిదండ్రుల పర్యవేక్షణతో పాటు ఆప్యాయత, పరస్పర నమ్మకం కూడా ఉంటే పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు దోహద పడుతుందని వివరించారు. శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీ మాత సేవా సమితి నిర్వహించిన దాండియా పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన మహిళలు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంగీతానికి అనుగుణంగా లయబద్ధంగా నృత్యాలు చేశారు. ముఖ్యంగా తేలు అంజయ్య కుమారుడు నితీష తన అద్భుతమైన డ్యాన్స్ ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకుని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. మహిళలు, చిన్నారుల ఉత్సాహభరిత ప్రదర్శనలతో ఉత్సవ ప్రాంగణం సందడిగా మారింది. సంప్రదాయ కళలను ప్రోత్సహించడంతో పాటు మహిళలు, బాలికల్లో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో శ్రీ మాత సేవా సమితి ఈ పోటీలను నిర్వహించింది. భక్తి కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రాధాన్యమివ్వడం గ్రామ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో శ్రీ మాత సేవా సమితి వ్యవస్థాపకురాలు భవాని మాత, సభ్యులు అన్నం హేమ, చిట్రెడ్డి విజయ, ముస్కు జల, గౌరి ప్రసాద్, కొత్తపెల్లి రవిసూర్య, గ్రామ మాజీ సర్పంచులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, తేలు నరేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెన్నమనేని సత్యరావు, ఉపసర్పంచ్ తేలు రాజేందర్, అన్‌రెడ్డి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

అత్యంత వైభవంగా విజయదశమి వేడుకలు

శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వేలాదిగా భక్తుల పూజలు

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్, చైర్మన్ తిరుమల వసంత గంగాధర్



కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలో విజయదశమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయం లో భక్తులు వేలాదిగా స్వామి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం 5 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర ఆలయము నుండి అశ్వ వాహనంపై శ్రీవారు కోరుట్ల పట్టణ శివారులోని సంగెం రోడ్డు లో గల జమ్మిగద్దె వద్దకు చేరుకొని జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జంబి కొట్టారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, పలువురు కౌన్సిలర్లు పాల్గొనగా, వందలాదిమంది భక్తులు హాజరై జమ్మి ఆకును బంగారంగా భావించి ఒకరిని ఒకరు ఇచ్చుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలో సుమారు 10 వరకు దుర్గామాతలను అందంగా ముస్తాబు చేసుకొని స్థానిక కార్గిల్ చౌరస్తా నుంచి శోభాయ మానంగా ఊరేగింపుగా తీసుకువచ్చి స్థానిక గడి గురించి వద్ద మహిషి సంహారం చేపట్టి వినాయక సాగర్ వద్ద నిమజ్జనం చేపట్టారు. ఈ వినాయక నిమజ్జనా ఉత్సవ సందర్భంగా కోరుట్ల సీఐ, ఎస్సై శ్యామరాజ్ ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా దసరా వేడుకలను ముగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ చైర్మన్ నరసయ్య, ఆలయ డైరెక్టర్లు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు

బిజెపి నాయకుడు రాజేందర్‌పై కత్తితో దాడి

గొడవను ఆపే క్రమంలో ఘటన

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని అర్బన్ కాలనీలో దేవి విగ్రహాల నిమజ్జనం సందర్భంగా మొదలైన చిన్న వివాదాన్ని బిజెపి నాయకులు గుజ్జేటి రాజేందర్ ఆపే క్రమంలో కత్తిపోట్లకు గురై గాయపడ్డారు. వివరాల ప్రకారం దేవి విగ్రహాల నిమజ్జనం సందర్భంగా కొందరు యువకుల మధ్య గొడవ జరుగుతుండగా, కాలనికి చెందిన ఒక యువకుడు జోక్యం చేసుకుని వారిని వారించి, మరోసారి గొడవలకు దిగవద్దని నచ్చచెప్పి పంపించారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న సదరు యువకులు దేవి విగ్రహాల నిమజ్జనం ముగించుకుని తిరిగి వెళుతున్న సమయంలో లారీలతో ఎదురుచూస్తూ మరోసారి గొడవకు దిగడంతో విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు రాజేందర్ జోక్యం చేసుకుని వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. దుర్గామాత నిమజ్జన కార్యక్రమం ముగించుకుని అర్బన్ కాలనీకి చేరుకుని రాజేందర్, కాలనీ యువకులు ట్రాక్టర్‌పై ఉన్న అలంకరణలను తొలగిస్తుండగా, అదే యువకులు కత్తితో అక్కడికి వచ్చి మరోసారి గొడవకు దిగారు. ఈ వివాదాన్ని ఆపేందుకు రాజేందర్ ప్రయత్నించినప్పటికీ, వారు వెనక్కి తగ్గకుండా కత్తితో రాజేందర్ పై దాడి చేసి పారిపోవడానికి ప్రయత్నం చేయగా స్థానికులు పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసు అధికారి ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఇద్దరు నిందితులను తన ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారు. కత్తి దాడిలో గాయపడిన బీజేపీ నాయకుడు గుద్దేటి రాజేందర్‌ను చికిత్స నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి తరలించారు.

కోరుట్ల వార్త



ఘనంగా శ్రీ సాయిబాబా 108వ పుణ్యతిథి వేడుకలు

వందలాదిగా పాల్గొన్న భక్తులు





కోరుట్ల, ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో శ్రీ సాయి బాబా 108వ పుణ్యతిథి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అర్చకులు ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. ఈ వేడుకల్లో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్లు ఆలయానికి రాగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అనూష, అర్చకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

సౌదీలో అయిలాపూర్ వాసి సాయి ప్రసాద్ మృతి

బాత్రూంలో గుండెపోటుతో పడి మృతి

కోరుట్ల రూరల్ , ప్రభాతవార్త : కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన సాయి ప్రసాద్ సౌదీ అరేబియాలో తాను ఉంటున్న రూములోని బాత్రూంలో పడి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటనతో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. సాయి ప్రసాద్ కొన్నేళ్లుగా ఉపాధి కోసం సౌదీ అరేబియాలో పనిచేస్తున్నాడు. గత కొన్ని రోజులుగా ఆయన ఆరోగ్యం సరిగా లేకపోవడంతో వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం. కుటుంబ పోషణ కోసం విదేశాలకు వెళ్లి పనిచేస్తున్న ఆయన అకాల మరణంతో భార్యాపిల్లలు పెద్ద దిక్కును కోల్పోయారు. సాయి ప్రసాద్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

విజయదశమి శమీ పూజ ప్రశాంత నిలయం ప్రారంభోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల ఆధ్వర్యంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన శమీ పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ హాజరైనారు.

సన్న రకాల వరి పై రాత్రివేళ రెమ్మ రాల్చే పురుగుల అటాక్

పొద్దంతా భూమిలో, రాత్రికి గోలలని కొరికేస్తున్న పురుగు
మొక్కజొన్నను పీడిస్తున్న కత్తెర పురుగు
పంటలను వెంటాడుతున్న పురుగులు
వాతావరణ మార్పులతో పంటలపై ఎఫెక్ట్
ఆందోళనలో రైతాంగం

మల్యాల, ప్రభాతవార్త: ఒకవైపు ఎల్ నినో ప్రభావంతో యాసంగి పంటల సాగు ప్రశ్నార్థకంగా మారగా, మరోవైపు వేసిన సన్న రకాల వరి పంటలకు తెగుళ్ల సమస్య రైతులను పీడిస్తుంది, అనేకమంది రైతులు ప్రభుత్వ సూచన మేరకు వరి సన్న రకాలను సాగు చేయగా, పోట్ట దశకు చేరుకొని మరో 1530 రోజుల్లో కోతకు వచ్చే సమయంలో వరి గింజలను , గోలకలను రెమ్మ రాల్చే పురుగు దాపురించింది, దీంతో వరి సాగు చేస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు, వాతావరణం లో చోటుచేసుకున్న మార్పుల వల్లనే అకస్మాత్తుగా పొలాలలో పురుగు వ్యాప్తి చెందుతుందని రైతులు కాబోతున్నారు, మండలంలోని రామన్నపేటలో పలువురి రైతుల వరి పొలాల లో ఈ పురుగు వ్యాప్తి చెందిందని గుర్తించారు, దీంతో వేసిన కొద్దిపాటి వరి పంటను పురుగు తినేసి తీవ్ర నష్టాన్ని గురి చేయడం రైతులు ఆందోళనకు గురవుతున్నారు, పలువురి పొలాలలో వరి మొదళ్ళు , వరి గోలకలను ఈ పురుగు తినేసి క్రమంగా పూర్తి స్థాయిలో పంటను నష్టానికి గురిచేస్తుంది, మండలంలో ఇప్పటికే ముత్యంపేట, తాటిపల్లి తదితర గ్రామాల్లో మొక్కజొన్నకు కంకినల్లి పురుగు పలువురు పంటలకు ఆశించినట్లు ఇటీవల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో జరిపిన పరిశీలనలో గుర్తించారు, ఈ మేరకు సంబంధిత రైతులకు వ్యవసాయ అధికారులు సలహాలను అందజేసి వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు, తాజాగా, పలుచోట్ల వరిపై కూడా పురుగు విజృంభించడం మొదలైంది,..

పంట పొలాలను పరిశీలించిన అధికారులు

మండలంలో వరి పంటలో రెమ్మ రాల్చే పురుగు వ్యాప్తిపై బుధవారం



వ్యవసాయ అధికారులు రామన్నపేటలో రైతుల పొలాలను పరిశీలించారు, ఈ సందర్భంగా, రైతులు తెగుళ్ల పురుగుల నివారణకు జాగ్రత్తలు పాటించాలన్నారు, ఉదయం వేళలో వరి పొలాల్లో ఈ పురుగు వరి దుబ్బుల్లో ఉండి రాత్రి వేళలో కంకిపై ఎగబాకి గొలుసులను కొరికి కత్తిరిస్తుందన్నారు, అంతేకాకుండా వీటి నివారణకు రైతులు పొలంలోకి వెళ్లి దుబ్బుల మధ్యలో పురుగు ఉనికిని గుర్తించి సమయానికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు, వీటి నివారణకు ప్రోఫినో పాస్ 2 మి ,లీ లేదా నోవా ల్యూరాన్ ,బెంజాయేట్ 1,5 మి, లీ ను లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలన్నారు, ముఖ్యంగా రైతులు ఈ పురుగు పట్ల అపరమతంగా ఉండాలని , ఇందుకోసం రైతు తన పొలంలో ఉదయాన్నే వరి మొదల వద్ద గొలలు తెగిపోయి ఉన్న ఆన వాళ్లను గుర్తించి, ఈ పురుగు నిర్మూలనకు వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి సూచనలు మేరకు మందులతో పిచికారి చర్యలను చేపట్టాలని ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి చంద్ర దీవక్ సూచించారు,



ఘనంగా దుర్గాదేవి నిమజ్జ నోత్సవాలు

మల్యాల, ప్రభాతవార్త; మల్యాల మండలంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి, శ్రీ దుర్గా దేవి మండపాల వద్ద శరన్నవరోత్సవాలు ఘనంగా నిర్వహించి, విజయదశమి రోజు భారీ ఊరేగింపులతో నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు, ఈ శోభాయాత్రలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు, మల్యాల తో పాటు తాటి పెళ్లిలో దుర్గామాత తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న అనంతరం విజయదశమి రోజు నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు, కాగా గ్రామాలలో దసరా సందర్భంగా, జమ్మి చెట్టు వద్ద శమీ పూజలు నిర్వహించి జమ్మి ఆకుతో ఒకరికొకరు ఆప్యాయంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు,



పెదపల్లిలో ఘనంగా విజయదశమి వేడుకలు

ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో విజయదశమి (దసరా) పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజయ దశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సత్యం, ధర్మం, న్యాయం ఎల్లప్పుడూ విజయం సాధిస్తాయనే గొప్ప సందేశాన్ని దసరా పండుగ సమాజానికి అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో జీవిస్తూ, పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పండుగలు ప్రతీకలుగా నిలుస్తాయని, మన పండుగలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకచోట చేరి సంతోషాలను పంచుకునే అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, అభివృద్ధి, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి మున్సిపల్ శాఖ నిరంతరం కృషి చేయాలని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధి



లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. దసరా పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు కొట్టే స్వరూప సదానందం, తోట ఫణీంద్ర, మొల్మూరి కమల్, బూతగడ్డ సంపత్, మంథని నర్సింగ్, దొడ్డుపల్లి జగదీష్, అమరిశెట్టి సతీష్, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు అంధులకు చూపునిచ్చిన నేత్రదాత శాతల్ల శ్రీనివాస్

ఓదెల,ప్రభాతవార్త: నేత్రదాత శాతల్ల శ్రీనివాస్ సంస్మరణ సభను ఆయన కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో బుధవారం ఓదెల మండల కేంద్రంలో వారి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బంధుమిత్రులకు నేత్రదానం, అవయవదానం, శరీరదానాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. శ్రీనివాస్ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించడంతో ఆయన కుటుంబ సభ్యులను అతిథులు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు అప్పని తిరుపతి, బీజేపీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.నేత్రదాత శాతల్ల శ్రీనివాస్ భార్య శీలత, కుమారులు మనోజ్, మణికంఠ, తల్లి కనకలక్ష్మి, తమ్ముడు కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు స్వప్న, రుద్ర, వశిష్ఠ, సింహ లను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం, మేరుగు సారంగం ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.



మృతుడి నేత్రాలతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : మండలంలోని పందిళ్ళ గ్రామానికి చెందిన వీణవంక పోచాలు ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు. మృతుడి మరణించడంతో, సామాజిక కార్యకర్త ఆడెపు భాస్కర్ మృతుడి కుటుంబ సభ్యులకు నేత్రదానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. దీనికి స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానానికి సంపూర్ణ అంగీకారం తెలిపారు. అనంతరం వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో కార్నియాలను సేకరించి, భద్రపరిచి సికింద్రాబాద్ ఐ బ్యాంక్‌కు పంపించారు. పందిళ్ళ గ్రామంలోనే ఇది తొలి నేత్రదానం కావడం విశేషం. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదాలు తెలిపారు.

హైస్కూల్‌లో సరస్వతి
మాత విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

మల్యాల , ప్రభాతవార్త: మల్యాల మండలంలోని తక్కలపల్లి ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ లో గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, ప్రముఖ వ్యాపారి కటకం సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి మాత విగ్రహం నెలకొల్పేందుకు గాను విజయదశమి సందర్భంగా భూమి పూజ నిర్వహించారు, తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతు చదువుల మాత శ్రీ సరస్వతి ఆలయం నిర్మించి వచ్చే వసంత పంచమి రోజు అందుబాటులోకి తీసుకువస్తానని ఈ సందర్భంగా సత్యనారాయణ తెలిపారు, కాగా, పాఠశాల అభివృద్ధిలో భాగంగా సత్యనారాయణ సరస్వతి ఆలయం ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల పలువురు అభినందించారు, కార్యక్రమంలో సర్పంచ్ చీకట్ల లత , జెడ్ పి హై స్కూల్ హెడ్మాస్టర్, ప్రముఖ న్యాయవాది ముద్ గంటి జనార్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సత్యం రెడ్డి, హనుమంత రెడ్డి , దండు అశోక్ , పాలకుర్తి లక్ష్మణ్, రంజిత్ పాల్గొన్నారు,



కాంగ్రెస్ నాయకుడికి జువ్వాడి పరామర్శ



మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి భార్య ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది గ్రామానికి రాగా..మండలంలోని వేంపేట గ్రామానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు బుధవారం వెళ్ళి పరామర్శించారు. కృష్ణారావు వెంట సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్,ఉప సర్పంచ్ సురేందర్,నాయకులు మహిపాల్ రెడ్డి,మహమ్మద్ నజీర్,భూమేష్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

యువకులపై హత్యా యత్నం

వ్యక్తిపై కేసు నమోదు రిమాండుకి తరలింపు

ఇబ్రహీంపట్నం ప్రభాతవార్త:

మంగళవారం రోజున ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో రాత్రి 11:00 గంటల సమయంలో మండల కేంద్రానికి చెందిన పిట్ల సాయికృష్ణ అను వ్యక్తి పాత గొడవలను మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన మేడి రిత్విక్ గౌడ్ మరియు సుంకేం నరేష్ అనే యువకులపై దాడి చేయడానికి బీర్ బాటిల్ తో వెళ్లగా దాడి సమయంలో రిత్విక్ గౌడ్ తప్పించుకోగా సుంకేం నరేష్ తలపై బీర్ బాటిల్ తో బలంగా కొట్టగా తలకు గాయం అయినదని ఫిర్యాదుదారుడు సుంకేం నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు పిట్ల సాయికృష్ణ కోసం గాలింపు చేపట్టగా జమ్మిగద్దె సమీపంలో గల మున్నూరుకాపు సంఘం భవనంలో తలదాచుకున్నడన్న సమాచారం మేరకు పోలీసులు నిందితుడు పిట్ల సాయి కృష్ణను పట్టుకొని పంచనామ అనంతరం రిమాండుకు తరలించడం జరిగినదని ఎస్ ఐ నవీన్ కుమార్ తెలియజేశారు.

పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు స్పష్టం చేశారు. బుధవారం వారం మెట్‌పల్లి పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మూడు రోజుల క్రితం సామాజిక మాధ్యమాల్లోని ఓ వాట్సాప్ గ్రూపులో ఎంపీ ధర్మపురి అరవింద్ ఫొటోతో పాటు, ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాలకు మంజూరైన హైమాస్ట్ లైట్ల విషయంలో అవినీతి జరిగిందంటూ ప్రచారం చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ వ్యవహారంపై పార్టీ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డికి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు వెల్లడించారు.నోటీసుకు మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా సమాధానం ఇవ్వని పక్షంలో పార్టీ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించినా, క్రమశిక్షణను ఉల్లంఘించినా సహించేది లేదని యాదగిరి బాబు హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సుదవేని మహేష్, పార్లమెంట్ కోకన్వీనర్ గుంటుక సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో దసరా సంబరాలు

ఇబ్రహీంపట్నం ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నంలో మంగళవారం రోజున దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు అశ్వవాహనంపై ఊరేగుతూ మహాలక్ష్మి మ్మ ఆలయం వద్ద శమీ వృక్షంనకు పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు జమ్మి ఆకులతో పరస్పరం అలయ్ బలాయ్ తీసుకుంటూ ఒకరినొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సర్పంచ్ బద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్, గ్రామ ఉత్సవ కమిటి అధ్యక్షులు శంకర్ ప్రత్యేక పూజలు నిరసించారు. ఇట్టి కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి డివిజన్‌లో ఘనంగా విజయదశమి వేడుకలు

వ్యవసాయ మార్కెట్ యార్డులో జమ్మి చెట్టుకు చైర్మన్ లింబాద్రి పూజలు



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం మున్సిపల్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంప్రదాయబద్ధంగా జమ్మి చెట్టుకు పూజలు చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో వైభవంగా దసరా వేడుకలు

ఎడ్ల బండి ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

స్వయంగా ఎడ్లబండి నడిపిన విప్..

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో విజయదశమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన సంప్రదాయ ఎడ్లబండి ర్యాలీలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఎడ్లబండిని నడుపుతూ ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కోరుట్ల బస్టాండ్ నుండి ప్రారంభమైన ఎడ్లబండి ర్యాలీ సుభాష్‌నగర్, సెస్ కార్యాలయం, బద్దిపోచమ్మ ఆలయం మీదుగా మహాలక్ష్మి మ్మ వీధి వరకు కొనసాగింది. పెద్ద సంఖ్యలో ప్రజలు, రైతులు, యువత ర్యాలీలో పాల్గొని దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దసరా పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారని అన్నారు.దక్షి ణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్న భక్తుల కోసం అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శరన్నవరాత్రుల సందర్భంగా గ్రామగ్రామాన దుర్గాదేవి అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తున్నారని పేర్కొన్నారు.సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షి ంచారు.భీమేశ్వర స్వామి, బద్దిపోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు ఎలాంటి కీడు జరగకుండా ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. వ్యవసాయం మన దేశానికి ప్రధాన జీవనాధారమని, రైతులు, పశుసంపద ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు.దూర ప్రాంతాలు, విదేశాల్లో ఉన్నవారు సైతం దసరా సందర్భంగా స్వగ్రామాలకు చేరుకుని తల్లిదండ్రుల ఆశీర్వాదాలు తీసుకోవడం, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పండుగ జరుపుకోవడం మన సంస్కృతిలోని గొప్పతనాన్ని చాటుతుందని అన్నారు.జమ్మి ఆకులను బంగారంగా భావించి పరస్పరం పంచుకోవడం, అలాయ్ బలాయ్ తీసుకోవడం ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమిని జరుపుకుంటామని, ఈ పండుగ స్ఫూర్తితో సమాజంలో మంచిని పెంపొందిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.గ్రామాలు, పట్టణాల్లో ప్రజలంతా శాంతియుత వాతావరణంలో భక్తిభావంతో పండుగను జరుపుకోవాలని, సంబంధిత అధికారుల సూచనలు పాటించాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ప్రార్థిస్తున్నట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



కోనరావుపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

పోలీస్ సిబ్బందికి ఎస్పీ ఆదేశాలు

ప్రభాత వార్త కోనరావుపేట



జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే లక్ష్యంతో బుధవారం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే కోనరావుపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు, నేరస్తులపై నిఘా తదితర అంశాలను సమీక్షి ంచారు.అలాగే ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవల గురించి వివరాలు ఆడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.పోలీస్ స్టేషన్‌లో వివిధ విభాగాల వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును వ్యక్తిగతంగా పరిశీలించారు.అధికారులు, సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్టుల వంటి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించారు.డయల్ 112కు ఫోన్ కాల్ వచ్చిన వెంటనే పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది స్పందించి సంఘటనా స్థలానికి చేరుకోవాలని, బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు.ఈ తనిఖీలో ఎస్పీ వెంట సీఐ రవీందర్, ఎస్ఐ రామ్మోహన్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాంరావుపల్లి లో బెల్ట్ షాపుకు వేలంపాట

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండలం రాంరావుపల్లి గ్రామంలో గ్రామస్తులు బెల్టు షాపుకు వేలంపాట నిర్వహించారు. గ్రామంలో ఒక వ్యక్తి కొద్ది రోజుల నుండి బెల్ట్ షాపు నిర్వహిస్తుండగా గ్రామ అభివృద్ధికి నిధుల సమీకరణ కోసం వేలంపాట నిర్వహించగా వేలంపాటలో రాములు. కిషన్ అనే వ్యక్తి పాల్గొన్నారు ఇందులో రాములు లక్ష ఒక వెయ్యి రూపాయలకు బెల్ట్ షాపును దక్కించుకున్నాడు. గ్రామ పెద్దల సమక్షంలో బెల్ట్ షాపుకు వేలంపాట నిర్వహించడం విశేషం. వేలంపాటలో బెల్ట్ షాపు దక్కని వ్యక్తి గ్రామ పొలిమేరలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపుకు వేలంపాట వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమైనా చందుర్తి ఎస్సై రమేష్ ను వివరణ కోరగా రామారావు పల్లెలో బెల్ట్ షాపు వేలంపాట విషయం తమ దృష్టికి రాలేదన్నారు. ఈ సంఘటనపై విచారణ చేపడతామన్నారు.

ఘనంగా స్వామివారి కల్యాణం

సూర్యప్రభ వాహనంపై స్వామివారి ఊరేగింపు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

శ్రీ శ్రీశాల శ్రీ లక్ష్మీ మ్మ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో బుధవారం ఉదయం 8 గంటల నుండి ఆరాధన, సేవా కాలం , హోమం ఆలయంలో అర్చకులు ఘనంగా నిర్వహించారు. సూర్యప్రభ వాహనంపై పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.మధ్యాహ్నం 12 గంటలకు ఎదుర్కొల్లు , వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు . రాత్రి చంద్ర ప్రభాహనంపై స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు.మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఈఓ మారుతి, అర్చకులు కృష్ణమాచార్యులు , నవీన్ కుమార్ చార్యులు, సుకుమార్, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. ఛటర్జీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో బుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ శ్రీ పి.జె.పి.సి. ఛటర్జీ ముఖ్య అతిథిగా హాజరై, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న భారత్–చైనా సరిహద్దులో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పది మంది భారత పోలీసుల త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అవసరమైతే ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి వెనుకాడరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ శ్రీ ఎం.ఐ.సురేష్ గారు, అసిస్టెంట్ కమాండెంట్ లు రాందాస్ , రాజు, సంజీవరెడ్డి ఆర్ఐలు ఆర్ఎస్ఐలు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

చెరువులో పడి వ్యక్తి మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త

:చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ముస్తాబాద్ మండల కేంద్రములో చోటు చేసుకుంది.ఎస్సై జ్యోతి తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మద్దికుంట బాలఎల్లయ్య (43) అను నతడు మంగలి షాప్ పెట్టుకోవడానికి చేసిన అప్పులు తీర్చలేక,మద్యానికి బానిసై జీవితముపై విరక్తి చెంది మంగళవారం ముస్తాబాద్ చెరువులో శవమై తేలినట్లు భార్య మానస పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కందికట్కూర్‌లో విషాదం.

..యువకుడు మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి లావణ్య-శ్రీధర్ దంపతుల కుమారుడు అక్షయ్(20)రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మంగళవారం రాత్రి పొత్తూరు నుంచి కందికట్కూర్‌కు ద్విచక్రవాహనంపై వస్తుండగా రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో అక్షయ్ కు తీవ్ర గాయాలు కాగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం.చేతికి అందివచ్చిన కుమారుడు అకాల మరణం చెందడంతో తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.స్థానిక పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పండుగ వేళ చోటుచేసుకున్న ఈ విషాద ఘటనతో కందికట్కూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అమ్మవారి ఆశీస్సులతో జగిత్యాల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మిక చింతనకు ప్రతీకలని, దుర్గామాత ఆశీస్సులతో జగిత్యాల ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆకాంక్షి ంచారు.జ్యోతి మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐకమత్యం, సోదరభావాన్ని చాటుతాయని అన్నారు. జగిత్యాల ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు, గొడవలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని, ప్రతి కుటుంబంలో ప్రశాంతత, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షి ంచారు.అమ్మవారి కృపతో రైతులు, కార్మికులు, వ్యాపారులు, మహిళలు, యువత, విద్యార్థులు అందరూ అభివృద్ధి సాధించాలని, జగిత్యాల పట్టణం అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నారు. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనలతో, పరస్పర గౌరవంతో సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని సూచించారు.దుర్గామాత ఆశీస్సులు జగిత్యాల ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం, ప్రతి కుటుంబంలో సంతోషం, పట్టణమంతా శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని కోరుకుంటూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

విజయదశమి వేడుకల్లో పాల్గొన్న మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో రుద్ర భవాని సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజల అనంతరం అమ్మవారి సన్నిధిలో జమ్మి చెట్టును ఏర్పాటు చేయగా, నిర్వహించిన జమ్మి పూజా కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జమ్మి ఆకులను పరస్పరం పంచుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకోవడం మన సంప్రదాయమని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువసేన సభ్యులు, 40వ వార్డు ప్రజలు, మహిళలు, భక్తులు, భగవత్ బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు.



సిరిసిల్ల వార్త



అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి:

అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో రుద్ర భవాని సేవా సమితి ఆధ్వర్యంలో చండీ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు హోమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకల్యాణం, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, పట్టణ అభివృద్ధిని ఆకాంక్షి స్తూ పూజలు చేశారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం పెంపొందాలని, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.చండీ హోమం సందర్భంగా వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 40వ వార్డుకు చెందిన మహిళలు, వార్డు సభ్యులు, భక్తులు, భగవత్ బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

జైనపల్లిలో శోభాయమానంగా దుర్గామాత శోభాయాత్ర

బీబీనగర్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

: దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బీబీనగర్ మండల పరిధిలోని జైనపల్లి గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం దుర్గామాత శోభాయాత్రను అత్యంత వైభవంగా ,శోభాయమానంగా నిర్వహించారు. అమ్మవారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలు మహిళల సంప్రదాయ నృత్యాలతో తో శోభాయాత్ర ఉత్సాహభరితంగా సాగింది.గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ వీధుల గుండా సాగిన శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కిర్తి హేమలత గణేష్ ముదిరాజ్,ఉప సర్పంచ్ మొరిగాడి చంద్రమోళి గౌడ్,మాజీ సర్పంచులు మొరిగాడి బాలమల్లేశ్ గౌడ్, తంతరపల్లి అంజయ్య గౌడ్,బెజ్జంకి నరేంధర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచులు నక్కిర్తి రమేష్,సోం శ్రీనివాస్,వార్డు సభ్యులు బెజ్జంకి అమరేంధర్ రెడ్డి,తమగొండి గణేష్,దొడ్డి రజిత రమేష్, ఉగ్గి నర్సింహ,నక్కిర్తి రాధిక రమేష్,మోతె కుమార్,సల్ల అనురాధ,నాయకులు తమగొండి బాలపోచయ్య,మైలారం మహేష్,ఎరుకల గణేష్ గౌడ్,దూడల మధు గౌడ్,తంతరపల్లి బాలకృష్ణ గౌడ్,నక్కిర్తి రాం చందర్,ఉత్సవ కమిటీ సభ్యులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,తంతరపల్లి అమరలింగం గౌడ్,బాను ప్రసాద్ గౌడ్,నక్కిర్తి హరిబాబు,సోం భాను,మోతె జంగయ్య,నక్కిర్తి మురళి,మొరిగాడి భాను, నక్కిర్తి కొండల్,శ్రీపాద భరత్,నక్కిర్తి శ్రీకాంత్,పుట్ట వినయ్ గౌడ్,మొరిగాడి భరత్ గౌడ్, రాంబాబు గౌడ్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన రిటైర్డ్ ఏఎస్సై రాజేశుని శ్రీనివాస్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త...



జగిత్యాలలో మానవత్వాన్ని చాటే సంఘటన చోటు చేసుకుంది. శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో ఉంటున్న ఒక అనాథ వ్యక్తి మృతి చెందగా, ఆశ్రమ అధ్యక్షుడు, రిటైర్డ్ ఏఎస్సై రాజేశుని శ్రీనివాస్ అతనికి అంత్యక్రియలు నిర్వహించి పెద్ద మనసు చాటుకున్నారు.గత తొమ్మిది నెలల క్రితం శ్రీనివాస్ అనే వ్యక్తి మతిస్థిమితం లేక రోడ్లపై తిరుగుతుండగా కొందరు గమనించి, రాజేశుని గుట్ట, జగిత్యాలలోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. అప్పటి నుండి ఆశ్రమంలోనే ఉంటున్నాడు.బుధవారం ఉదయం లేచి ఆరోగ్యం బాగాలేదని, చలిగా ఉందని చెప్పి టీ తాగి బెడ్ షీట్ కప్పుకొని పడుకున్నాడు. ఆశ్రమ మేనేజర్ మోటూరి నాగలింగం డాక్టర్ ను తీసుకువచ్చి చూపించగా, అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.విషయం తెలుసుకున్న ఆశ్రమ నిర్వాహకులు వెంటనే వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేసి, చింతకుంట వద్ద గల శ్మశానంలో హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా రాజేశుని శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ ప్రధాన కార్యదర్శి రంగు రాజయ్య, కోశాధికారి కప్పల చంద్రమోళి, మేనేజర్ మోటూరి నాగలింగం, ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.పేగు బంధం లేకపోయినా, కేవలం పేరు బంధంతో అనాథ శవానికి అన్నీ తానై నిలిచిన రాజేశుని శ్రీనివాస్ సేవలను ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు కొనియాడారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంకా ఎవరైనా అనాథ వృద్ధులు ఉంటే తమ ఆశ్రమంలో చేర్చుకుంటామని, అలాగే ప్రజలు తమ జన్మదినం, వివాహ వార్షికోత్సవం, పెద్దల జయంతి, వర్ధంతి రోజులను ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో జరుపుకొని వారికి భోజన సదుపాయం కల్పించవచ్చని తెలిపారు.

సీనియర్ సిటిజెన్స్ దసరా సమ్మేళనం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం, ఆలయ్ బలయ్ కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం అసోసియేషన్ కా ర్యాలయంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో బతుకమ్మ పోటీల్లో,దసరా క్రీడల్లో విజేతలకు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ ఆర్ దేశాయ్, రిటైర్డ్ జిల్లా అటవీ శాఖాధికారి పూసాల అశోక్ రావు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం జమ్మి ఆకులు పంచుకుంటూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ భాయ్, భాయ్ అంటూ ఆలయ్, బలయ్ చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి లో సర్వమత సమ్మేళనం భావనతో అందరం ఒక్కటే అనే సందేశం సీనియర్ సిటిజెన్స్ తరపున తెలుపడానికి రాష్ట్ర అధ్యక్షులు పోతు నర్సింహా రావు సూచనలతో దసరా పండుగ సందర్భంగా ఆలయ్, బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, అశోక్ రావు, ఎం. డి. యాకూబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, కార్యదర్శి రాజ్ గోపాల్ చారి,ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షులు కండ్ల గంగాధర్, బుగ్గారం అధ్యక్షులు దుబ్బేశం, మల్యాల అధ్యక్షులు ఎం. డి యాకుబ్, గొల్లపల్లి అధ్యక్షులు వీరారెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, కార్యదర్శి సింగం గంగాధర్, పుప్పాల నర్సింగారావు, సింగం భాస్కర్, డేవిడ్,కరుణ,జలజ,విజయలక్ష్మి,సింగం పద్మ,జిల్లా, డివిజన్ల, మండలాల, గ్రామాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జగిత్యాల అభివృద్ధి, ప్రజల సుఖసంతోషాలే ఆకాంక్ష

జమ్మి గద్దె వద్ద షమీ పూజలో మున్సిపల్ చైర్‌పర్సన్ వాణి శ్రీనివాస్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని జమ్మి గద్దె వద్ద ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన షమీ పూజలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమింద్ల వాణి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులతో పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, జగిత్యాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని వాణి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించే షమీ పూజకు జగిత్యాలలో ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, జమ్మి వృక్షానికి పూజలు చేసి జమ్మి ఆకులను బంగారంగా భావించి పరస్పరం పంచుకోవడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రతతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించారు. వేడుక ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, నాయబ్ తహసీల్దార్ రాజేందర్ రావు, కౌన్సిలర్లు సుంకేటి మమత రామకృష్ణ రెడ్డి, అరవ లక్ష్మి, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, కోరే జయ గంగామల్లు, వేముల శ్రీనివాస్, క్యాదాసు నవీన్, కూతురు శేఖర్, చీటి లక్ష్మీనారాయణ, పిట్ట ధర్మరాజు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన వైద్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:..



నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య విభాగంలో వర్క్ చేస్తున్న డాక్టర్లు వివిధ క్యాడర్లో పనిచేస్తున్న సిబ్బంది వేతన సవరణ సవరణ కావాలని పిఆర్సీలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత పెంచాలని కోరుతూ జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. శాసనసభ్యులు మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషిన్ అనేది ఒకప్పుడు యూపీ ప్రభుత్వ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా ఒక ప్రభుత్వ విధానం ఉండాలని దేశ ప్రజలందరికీ వైద్యం అందాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రారంభించింది...జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విషయంలో మీ వంతు సహకారం ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరికీ 1,2 తేదీల లోనే జీతాలు వస్తున్నాయని అన్నారు.. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగింది వాస్తవం అని అన్నారు.... జగిత్యాల నియోజకవర్గంలోనే అత్యధికంగా పల్లె దావకానాలు తీసుకురావడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితులలో ఆర్థిక ఇబ్బందులు ఎంతగా ఉన్నా మీ డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలను పరిష్కరించే విషయంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు...

జగిత్యాల వార్త



ఘనంగా బాబా 108 వ పుణ్యతిథి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త...



జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీ గుట్ట రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో గ లశ్రీ షిర్డీ సాయిబాబా మందిరం లో బుధవారం సాయిబాబా 108 వ పుణ్యతిథి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆస్థాన అర్చకులు గుంటి నిరంజన్ పర్యవేక్షణ లో ఉదయం నుండి బాబా ప్రతిమకు భక్తుల స్వహస్తల మీదుగా పాలాభిషేకం గావించారు, మహిళలు విశేష పూజలు, భజనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం బాబా వారికి వేద పండితులచే విశేష హారతి చేశారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు పల్లెర్ల శంకర్ రావు ఉటూరి భాస్కర్ నరేందుల అమర్ కొత్తపల్లి శ్రీనివాస్ లక్ష్మి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక కృష్ణా నగర్ యందు గల శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం లో కూడా బాబా 108 వ పుణ్యతిథి వేడుకలు ఘనంగా చేశారు. డా. సతీష్ కుమార్, మార కైలాసం, నాగుల కిషన్ గౌడ్, రాం కిషన్ రావు, తిరుపతి గౌడ్, పూజారి గుండయ్య పాల్గొన్నారు.

షమీ పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమింద్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ వద్ద విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జమ్మి చెట్టు వద్ద నిర్వహించిన సంప్రదాయ షమీ పూజలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమింద్ల వాణి శ్రీనివాస్ పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినాన జమ్మి చెట్టును పూజించడం ఆనవాయితీగా వస్తోందని, ఈ పర్వదినం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.అలాగే జగిత్యాల పట్టణ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని కోరుకున్నారు.

నవదుర్గమ్మను దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

విజయదశమి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని నవదుర్గ క్షేత్ర పీఠంలో శ్రీ నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయదశమి రోజున అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, దుర్గామాత ఆశీస్సులతో జగిత్యాల జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ప్రార్థించారు.అదే సమయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ కూడా నవదుర్గ క్షేత్ర పీఠాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు కూడా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి

ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి నిలుస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని రాంలీలా మైదానంలో రాంలీలా కమిటీ చైర్మన్ కుంట రాజేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ దహన కార్యక్రమానికి ఆయన టీఎన్జీఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేందుకు ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, శ్రేయస్సును నింపాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి, అంకిత్



సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ ఎంపీపీ పొన్నాల భూలక్షి మ్మ, ఉపసర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి,సంపత్ రెడ్డి, గసికంటి లక్ష్మారెడ్డి, బుదారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, కొండలరావు, పోలు రాము, రమేష్, అయితం వెంకన్న,వివిధ గ్రామాల సర్పంచులు,వివిధ రాజకీయ పక్షాల నాయకులు, రాంలీలా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అలుగునూరులో ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూరులో శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న అమ్మవారి మహా కలశాన్ని నిర్వహించిన వేలంలో అలుగునూరుకు చెందిన సిరిసిల్ల సుశీల-శంకర్ దంపతులు రూ.51 వేలతో దక్కించుకున్నారు.గత నాలుగేళ్లుగా వరుసగా ఈ దంపతులే మహా కలశాన్ని



దక్కించుకోవడం విశేషం. అమ్మవారి ఆశీస్సులతో నవరాత్రి పూజలు అందుకున్న కలశాన్ని సొంతం చేసుకోవడం సంతోషంగా ఉందని శంకర్ తెలిపారు. తన కుటుంబంతో పాటుఅందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అలుగునూరులోని పలు దుర్గాదేవి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, సుమారు యాభై ఒక్కవేల విలు వైన యాభై వేలస్కూటీ నిబహుమతిగా అందజేసినట్లు శంకర్ వెల్లడించారు.

పోలీసు అమరవీరులు త్యాగాలు మరవలేనివి

మానకొండూర్ సిఐ. శ్రీలత

మానకొండూర్, ప్రభాతవార్త :

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మానకొండూరు సీఐ శ్రీలత అన్నారు. బుధవారం పోలీసుల సంస్కరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మానకొండూరు మండల కేంద్రంలోని దివంగత ఎస్సై సంజువ్ విగ్రహానికి మానకొండూరు సిఐ శ్రీలత పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. మానకొండూరు గ్రామానికి చెందిన ఎస్సై ఉండుంటి సంజవ్ వరంగల్ జిల్లా ఏటూరు నాగారం, తుపాకుల గూడెం లో పోలీసులకు నక్సలైట్స్ మధ్య జరిగిన



కాల్పుల్లో వీరమరణం చెందాడని అన్నారు. ఎస్సై సంజువ్ విధి నిర్వహణలో ప్రజలకు అందించిన సేవలను సిఐ కొనియాడారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు రాత్రింబవళ్లు పనిచేయటమే కాకుండా శాంతి భద్రతల పరిరక్షణలో అనేకమంది అమరులయ్యారని వారి సేవలను మరవలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ రామ్ నాగేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ లో వైభవంగా దసరా వేడుకలు

.వేములవాడ ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం వైభవంగా దసరా నవరాత్రి వేడుకలు జరిగాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయం భీమన్న ఆలయంలో 9 రోజులుగా దేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతిరోజు వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. 9 వ రోజు శ్రీ మహాలక్షి మ్మ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారిని అలంకరించారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం గావించారు. అమ్మవారికి శ్రీ సూక్తం శ్రీ దుర్గా సూక్తం ద్వారా లలితా సహస్రనామ అష్టోత్తర సహిత పూజలు చేశారు. దసరా వేడుకల్లో భాగంగా ఉదయం ఆలయంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఆయుధ పూజ అనంతరం భక్తులకు స్వామివారి దర్శన ప్రవేశం కల్పించారు. అనంతరం 10 గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి చేశారు. ఉదయం మహాలక్షి మ్మ ఆలయం,జంబి గద్దె వద్ద జమ్మి చెట్టు



కు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరుడు పార్వతి దేవి అనంత పద్మనాభ స్వామి లకు ఆలయంలో శమీ పూజ గావించారు. ఆలయంలో నిత్య పూజలు అభిషేకాలు నిషి పూజ తో నవరాత్రులు ముగిసాయి. ఉత్సవమూర్తులను పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. దసరా సందర్భంగా భక్తులు పట్టణ ప్రజలు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వాహనాలకు వాహన పూజ జరిపించుకున్నారు. స్వామివారి ఊరేగింపు వేడుకలలో రాజకీయ పార్టీల నాయకులు భక్తులు పాల్గొన్నారు.

చందుర్తి మండలంలో దుర్గామాతల శోభ యా ఘనంగా నిమజ్జనం

చందుర్తి: ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గ మాతల శోభయాత్ర బుధవారం రాత్రి వైభవంగా సాగింది. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పల్లె మీద యువ చైతన్య యూత్ . కచ్చిర్ వద్ద యువసేన యూత్ ఆధ్వర్యంలో దుర్గ మాతలను ప్రతిష్టించి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు మ్యాకల రాజు, పందిరి శ్రీనివాస్. తాళ్ల పెల్లి కాశీనాథం. అటుకుల మధుసుధన్.ఆడ గట్ల గంగాధర్. గడ్డం అనిల్, వడ్నాల శ్రీనివాస్. శశాంక్. మానుకనాగరాజు. చిగుర్ల గిరీష్





భవాని దీక్ష పరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో అమ్మవారిని ట్రాక్టర్ లో అలంకరించి గ్రామంలో డీజే సౌండ్ల మధ్య ఊరేగించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గ్రామస్తులు మంగళ హారతులతో స్వాగతం పలికారు . దుర్గామాత ఊరేగింపులో మహిళల కోలాటాలు. నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక చెరువులో దుర్గామాతలను నిమజ్జనం చేశారు. మిగతా గ్రామాల్లో కూడా దుర్గామాత శోభాయాత్ర అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.

కరీంనగర్ వార్త

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్



మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు తాండ్ర మల్లికార్జున్ (48) అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మృతుడి అంత్యక్రియలో పాల్గొని పాడే మోశారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుల కు హెల్త్ కార్డ్ లు మంజూరి చేయాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లో వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో హెల్త్ కార్డులు , వార్డు సభ్యుల సమస్యలపై తెలంగాణ వార్డు సభ్యుల సంఘం ఆధ్వర్యం లో పోరాటం చేయబోతున్నామని ప్రతి ఒక్క వార్డు సభ్యులు తమతో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పలువురు వార్డు సభ్యుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుడు ఎస్ఐ ఉండాటి సంజీవ్‌కు సీపీ గౌష్ ఆలం ఘన నివాళి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త



:పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అమరవీరుడు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఉండాటి సంజీవ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కరీంనగర్ జిల్లా మానకొండూరు గ్రామానికి చెందిన బాలరాజు కుమారుడైన సంజీవ్.. 1964 ఆగస్టు 10న జన్మించారు. అనంతరం 1991 జూలై 15న సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పోలీస్ శాఖలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తున్న తరుణంలో, 2002 మార్చి 11న అప్పటి వరంగల్ జిల్లా ఏటూరునాగారం ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆయన వీరమరణం పొందారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలను, శాంతిభద్రతలను పరిరక్షి ంచడం కోసం తమ ప్రాణాలనూ లెక్కచేయకుండా త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. అమరవీరుల త్యాగాలు ప్రతి పోలీస్ సిబ్బందికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.

తోపుడు బండితో ఉపాధి

మహిళా వ్యాపారికి బిఆర్ఎస్ నేతల అభినందనలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

:స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి అందించిన కానుకతో ఓ మహిళ స్వయం ఉపాధికి బాటలు వేసుకున్నారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో భీమారపు రేణుక అనే మహిళకు ఉచితంగా వచ్చిన తోపుడు బండిపై బుధవారం అరటి పండ్ల వ్యాపారాన్ని ప్రారంభించారు. ఈ చిరు వ్యాపారాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు లాంఛనంగా ప్రారంభించి, ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

ఇటీవల శాలిని రెడ్డి తన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా పట్టణంలోని 25 మంది పేదలకు ఉచితంగా తోపుడు బండ్లను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఆ పథకం కింద లబ్ధిపొందిన రేణుక.. బుధవారం తన వ్యాపారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉచితంగా అందిన తోపుడు బండి సాయంతో చిరు వ్యాపారం చేసుకుంటూ, తన కుటుంబాన్ని గౌరవప్రదంగా పోషించుకుంటానని ఆనందం వ్యక్తం



చేశారు.ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు గందె శ్రీనివాస్, 15వ వార్డు కౌన్సిలర్ వెంకట్ నాయక్, మాజీ కౌన్సిలర్లు మారేపల్లి సుశీల, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు ఎండీ. అంజాదుల్లా ఖాన్, శ్రీనివాస్, పిల్లి సమ్మయ్య, ఎం. సంజీవ రావు, క్యాస రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు ఉచిత మందుల పంపిణీ

అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలి.

అమెరికా డాక్టర్ నేరెళ్ల దామోదర్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఇండియన్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలోని దుర్గామాత అమ్మవారి సన్నిధిలో శివాలయం దగ్గర చిన్నపిల్లలకు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అమెరికా డాక్టర్ నేరెళ్ల దామోదర్ చేతుల మీదుగా చిన్నపిల్లలకు (016) సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మడిపల్లి గ్రామంలో గతంలో కూడా పెద్ద ఎత్తున అన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులచే అన్ని రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంత ఎత్తుకు ఎదిగిన మూలాలు మర్చిపోకుండా పుట్టిన ఊరు పై ఉన్న మమకారంతో అమెరికా నుండి వచ్చి చిన్న పిల్లలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వేద పండితులు రాజగోపాల్ ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారికి అర్చనలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ



సందర్భంగా డాక్టర్ నేరెళ్ల దామోదర్ మాట్లాడుతూ పుట్టి పెరిగిన ఊరుని ఎప్పుడూ మరిచిపోనని గ్రామానికి వైద్య పరంగా కానీ ఏ ఇతర మోలిక అవసరాలకు గాని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలతో సిరి సంపదలు కలగాలని ప్రార్థించారు. భక్తి భావంతో నిర్వహించిన పూజలతో అమ్మవారి సన్నిధిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోషిని సత్యనారాయణ నాగపూరి శ్రీనివాస్ శ్రీ దుర్గ భవాని అసోసియేషన్ సభ్యులు భవాని స్వాములు,భక్తులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పోరండ్ల శ్రీ దుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో బ్రహ్మకలశ పూజలువిగ్రహ దాతలకు సన్మానం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో శ్రీ దుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో బ్రహ్మకలశం ప్రధానోత్స వ కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆలయ విగ్రహ దాతలైన నాగిరెడ్డి గంగారెడ్డి శ్వేత దంపతులను సేవాసమితి కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సన్మానించి, బ్రహ్మకలశం ప్రధానోత్సవం గావించారు.సమితి సభ్యులు,గ్రామ ప్రజలు దాతల కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షి ంచారు.అనంతరం నిర్వహించిన పూజా విధులలో భాగంగా శ్రీ చక్ర యంత్రం వేలంపాటను నిర్వహించారు.ఈ వేలంపాటలో పడిగెల



గంగారెడ్డిరమ దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు సుభాష్,రమ్య,అరవింద్ అత్యంత ఉత్సాహంతో పాల్గొని 17,500 రూపాయలకు శ్రీ చక్ర యంత్రాన్ని కైవసం చేసుకున్నారు .ఈ సందర్భంగా శ్రీ దుర్గ సేవాసమితి పోరండ్ల ప్రతినిధులు దాతలకు, వేలంపాట విజేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,అమ్మవారి అనుగ్రహంతో అందరికీ ఆయురారోగ్యాలు ,అష్టైశ్వర్యాలు కలగాలని కోరుకున్నారు.

కుష్ట వ్యాధి రహిత జగిత్యాలే మన లక్ష్యం

నేటి నుండి జగిత్యాల జిల్లాలో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. జి. సుజా

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త,

కుష్ట వ్యాధి రహిత జగిత్యాలే లక్ష్ యంగా జిల్లాలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సుజాత తెలిపారు.ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, ఎ న్ ఎం లు, పి హెచ్ సీ, యు పి హెచ్ సీ ఆరోగ్య బృందాల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి కుష్ట అనుమానితులను గుర్తిస్తారని తెలిపారు.కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలు:కుష్ట అనుమానితులను గుర్తించడం,ప్రారంభ దశలోనే వ్యాధిని నిర్ధారించడం,ఉచిత ఎం డి టి చికిత్స అందించడం,చేతులు, కాళ్లు, ముఖంలో శాశ్వత వైకల్యాలను నివారించడం వంటి కార్యక్రమాలను చెప్పాడుతామన్నారు.స్పర్శ తెలియని తెల్లటి, ఎర్రటి లేదా రాగి రంగు మచ్చలు, చర్మంపై బొడిపెలు, గడ్డలు, చేతులు కాళ్లలో తిమ్మిర్లు, బలహీనత, నొప్పి తెలియని పుండ్లు, చేతివేళ్లు వంగిపోవడం, పాదాల్లో వైకల్యాలు, ముఖంలో అసాధారణ మార్పులు ఉన్నట్లయితే వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలన్నారు.ప్రజలు తమ ఇంటికి వచ్చే ఆరోగ్య బృందాలకు సహకరించాలని, లక్షణాలు ఉంటే దాచకుండా తెలియజేయాలని, అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి, ప్రతి అనుమానిత కేసును గుర్తించి వెంటనే పి హెచ్ సీ, యు పి హెచ్ సీ కి రిఫర్ చేయాలని, ఏ ఒక్క కేసు కూడా మిస్ కాకుండా చూడాలని ఆదేశించారు.ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సహకరించాలని కోరారు. కుష్ట వ్యాధి పూర్తిగా నయం చేయవచ్చని, ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్సతో వైకల్యాలను నివారించవచ్చని తెలిపారు.మనందరి సంకల్పం ప్రతి ఇంటికి చేరుదాం, ప్రతి కేసును గుర్తిద్దాం, ప్రతి రోగికి చికిత్స అందిద్దామని పిలుపునిచ్చారు.

మృతుడు రాజమోళికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

:జగిత్యాల పట్టణ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన సీనియర్ అసిస్టెంట్ శీలం ప్రవీణ్ తండ్రి రాజమోళి మరణించగా వారి కుటుంబ సభ్యులను



పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట నాయకులు రంగు రాజయ్య హరి చరణ్ రావు కొలగని మధు తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్ వార్త



సమిష్టి కృషితోనే దసరా వేడుకలు సక్సెస్

మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని కృతజ్ఞతలు



హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణంలో విజయదశమి వేడుకలు అత్యంత వైభవంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు, సిబ్బందితో పాటు కౌన్సిల్ సభ్యులు, రామలీలా కమిటీ, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు, పట్టణ ప్రజలందరి సమన్వయం, అంకితభావం వల్లే ఈ వేడుకలు విజయవంతమయ్యాయని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "అందరి సమిష్టి కృషే ఈ గొప్ప విజయం" అని కొనియాడిన ఆమె.. పట్టణంలో ఐక్యత, సోదరభావం, సంస్కృతీ సంప్రదాయాలు ఎల్లప్పుడూ వెల్లివిరియాలని, భవిష్యత్తులోనూ ప్రజల సహకారం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

స్నేహితుడి కుటుంబానికి 1.86 లక్షల ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణ వంక మండలం కిష్టం పేట గ్రామానికి చెందిన ఉడుత సునిల్ జూలై 1వ తేదీన మరణించాడు.అతని ముగ్గురి కూతుళ్ళ కి,కుటుంబానికి అండగా నిలిచేందుకు పదవ తరగతి,ఇంటర్మీడియట్ లో కలిసి చదువుకొన్న స్నేహితులతో పాటు సోషల్ మీడియా ద్వారా మానవత దృక్పథంతో స్పందించిన దాత లందరూ కలిసి బుధవారం ఒక లక్షా 86 వేలు కుటుంబానికి అందజేశారు. కష్ట కాలములో స్నేహబంధం విలువ తెలుసుకొని ,ఆపద సమయములో అండగా నిలవడమే నిజమైన మృతుని తరగతి సహచరులు పేర్కొన్నారు.

ఘనంగా రావణ సుర వద వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే పాడి



వీణవంక, ప్రభాత వార్త,

వీణవంక మండల కేంద్రంలో నీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రావణ సుర వడవేడుకలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మండలములో నీ వివిధ గ్రామాల,వీణవంక నుండి హాజరైన అశేష జనం మద్యం రావణ సుర వద వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనికిముందు ఎమ్మెల్యే సతీమణి షాలిని రెడ్డి జన్మదిన వేడుకలను హై స్కూల్ మైదానంలో ఘనంగా నిర్వహించారు.....దసరా వేడుకలు వీణవంక మండల కేంద్రంతో పాటు మండలములోని 26 గ్రామాల్లో దసరా వేడుకలను ఆయా గ్రామాల సర్పంచులు ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే వీణవంక మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దసరా వేడుకలకు హాజరుకగా స్థానికి వేద పండితుడు జగదీశ్వర శర్మ వేద మంత్రోచ్చారణ ల జమ్మి పూజ నిర్వహించగా , ఎమ్మెల్యే,స్థానికి సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ లు జమ్మి పూజ హారతిని స్వీకరించారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్, వార్డు సభ్యులు,మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్ తో పాటు వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కోల్‌బెల్ట్‌లో దసరా జోష్.. జైభారత్ విన్యాసాల హోరు..!

ఆరు దశాబ్దాలుగా కొనసాగుతున్న అకాడ ప్రదర్శనలు
కత్తులు, తల్వార్లతో బాలికల సాహస విన్యాసాలు
ప్రధాన చౌరస్తాలో అతిథుల ప్రదర్శనలు
రావణ దహనంతో పల్లెపల్లెనా పండుగ సందడి





గోదావరిఖని , ప్రభాతవార్త: సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతంలో విజయదశమి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించిన సంబరాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. గోదావరిఖనిలో జైభారత్ హనుమాన్ అకాడ ఆధ్వర్యంలో చేపట్టిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రదర్శనలను తిలకించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్, పెద్దపల్లి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆసంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై అకాడ ప్రదర్శనలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాలుగా దసరా సందర్భంగా జైభారత్ హనుమాన్ అకాడ నిర్వహిస్తున్న విన్యాసాలు ప్రత్యేక గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరూ అకాడలో శిక్షణ పొందాలని పిలుపునిచ్చారు.గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద వడ్డేపల్లి రామచందర్, ఆసంపల్లి శ్రీనివాస్ స్వయంగా విన్యాసాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భాజపా రాష్ట్ర నాయకురాలు కందుల సంధ్యారాణి సైతం అకాడ విన్యాసాల్లో పాల్గొన్నారు. కత్తులు, తల్వార్లు, కర్రలతో హనుమాన్ అకాడ బాలికల బృందం ప్రదర్శించిన సాహస విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గోదావరిఖనితోపాటు రామగుండం, ఎన్టీపీసీ, ఎనిమిదో కాలనీ, బసంత్‌నగర్, ఎఫ్‌సీఐ ప్రాంతాల్లోనూ రావణాసురుడి వధ కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలు వేడుకల్లో పాల్గొని విజయదశమి సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.కార్యక్రమంలో హనుమాన్ అకాడ మాస్టర్లు మచ్చ శంకర్, ఎండీ జాఫర్, నాయకులు పెద్దెల్లి ప్రకాష్, నాతరి ఆదిత్య, గాలిపెల్లి తిరుపతి, వడ్లూరి శ్రీనివాస్, శనిగరపు చంద్రశేఖర్‌తోపాటు వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

జూలపల్లి మండలానికి ప్రత్యేక పోస్టల్ కేంద్రం ఏర్పాటు చేయాలి

పోస్టల్ శాఖ ఉన్నతాధికారులకు జూలపల్లి మండల అభివృద్ధి సాధన సమితి వినతి



జూలపల్లి,ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలోని జూలపల్లి మండల ప్రజలకు పోస్టల్ సేవలను మరింత చేరువ చేయాలని, ప్రస్తుత పోస్టల్ సేవల వ్యవస్థను సమీక్షించి జూలపల్లిలో మండల స్థాయి పోస్టాఫీసును ఏర్పాటు చేయాలని కోరుతూ జూలపల్లి మండల అభివృద్ధి సాధన సమితి తరఫున తెలంగాణ పోస్టల్ శాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు సమితి అధ్యక్షులు డా. మారం తిరుపతి యాదవ్ తెలిపారు.జూలపల్లి మండలంలో నివసిస్తున్న ప్రజలు ఉత్తరాలు, రిజిస్టర్డ్ పోస్టులు, స్పీడ్ పోస్టులు, పొదుపు పథకాలు, ఇతర పోస్టల్ సేవల కోసం ఇబ్బందులు ఎదుర్కొనకుండా స్థానికంగానే అన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్న పోస్టల్ కార్యాలయాల పరిధి, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామాల నుంచి పోస్టల్ కార్యాలయాలకు వెళ్లేందుకు పడుతున్న దూరం, సమయం వంటి అంశాలను పరిశీలించి జూలపల్లి మండల ప్రజలకు అనుకూలమైన విధంగా పోస్టల్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని కోరారు.ఈ సందర్భంగా సమితి తరఫున ప్రధానంగా మూడు డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.జూలపల్లి మండల ప్రజలకు అన్ని రకాల పోస్టల్ సేవలు అందుబాటులో ఉండేలా జూలపల్లిలో మండల స్థాయి పోస్టాఫీసును ఏర్పాటు చేయాలి.మండలంలోని అన్ని గ్రామాలకు పోస్టల్ సేవలు సులభంగా అందేలా తగిన సిబ్బంది, అవసరమైన మోలిక సదుపాయాలు, సమర్థవంతమైన సేవల పంపిణీ వ్యవస్థను కల్పిం చాలి. ప్రస్తుతం ఎలిగేడు బ్రాంచ్ పోస్టాఫీసు పరిధిలో కొనసాగుతున్న సేవల వ్యవస్థను సమీక్షించి, నిబంధనల ప్రకారం జూలపల్లి మండలానికి ప్రత్యేక పోస్టల్ కేంద్రం లేదా తగిన స్థాయి పోస్టాఫీసు మంజూరు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పోస్టల్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా వృద్ధులు, రైతులు,మహిళలు, విద్యార్థులు ,పింఛన్‌దారులు, సామాన్య ప్రజలకు పోస్టల్ సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని డా. మారం తిరుపతి యాదవ్ అన్నారు. జూలపల్లి మండల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి,క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, ప్రజలకు మెరుగైన పోస్టల్ సేవలు అందేలా తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

దుర్గాదేవిలను దర్శించుకున్న మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రంలోని గ్రామంలో నిర్వహిస్తున్న అన్ని దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం చివరి రోజు కావడంతో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ దుర్గాదేవి మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండపాల వద్దకు వచ్చిన ఆకుల మహేందర్‌ను భవానీ భక్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందారు.



వీధి దీపాలు అందించిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు పాలాభిషేకం

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య మాట్లాడుతూ, గ్రామానికి వీధి దీపాలు అందించినందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే విజయ రమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఆయన సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డాక్టర్ దాసరి రాజన్న, గ్రామ ఉప సర్పంచ్ రెడ్డి రజనీకాంత్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



ఎంపీకి ప్రోటోకాల్ కల్పించడంలో అధికారుల వైఫల్యం

మాజీ ఎనఎస్‌యూఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, నిబంధనల ప్రకారం ప్రోటోకాల్ అమలు చేయాలని మాజీ ఎన్ ఎస్ యూ ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 20న నిర్వహించిన దసరా ఉత్సవాలకు ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఆహ్వానించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. రూ.12 లక్షల ప్రభుత్వ నిధులతో జరిగిన జమ్మి పూజ, రావణ దహన కార్యక్రమాల నిర్వహణను మున్సిపల్ కమిషనర్ దగ్గరుండి పర్యవేక్షించినప్పటికీ ఎంపీకి సమాచారం ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని విమర్శించారు. జిల్లా కలెక్టర్ సూచనలతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపిస్తూ, ఎంపీని ఉద్దేశపూర్వకంగా పిలవకపోవడం వెనుక కుల వివక్ష ఉందనే అనుమానాలను వ్యక్తం చేశారు. పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనుల కోసం వంశీకృష్ణ కృషి చేస్తూ, కేంద్రం నుంచి నిధులు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని గుర్తుచేశారు. అలాంటి ప్రజాప్రతినిధిని ప్రభుత్వ కార్యక్రమానికి దూరంగా ఉంచడం సమంజసం కాదన్నారు. ఈ అంశాన్ని మున్సిపల్ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, పార్లమెంటరీ ప్రోటోకాల్ విభాగానికి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని, ఇకపై ఎలాంటి వివక్షకు అవకాశం లేకుండా చూడాలని సునీల్ గౌడ్ స్పష్టం చేశారు.

ఘనంగా జరిగిన దసరా పండుగ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో మంగళవారం విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యువతీ యువకులు జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్నేహపూర్వకంగా అభివాదం తెలుపుకున్నారు మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం దుర్గామాతను దప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా గ్రామాల కూడలి వద్ద మంగళ హారతులతో స్త్రీలు వీడ్కోలు పలికారు తమ మాంగల్యాన్ని కాపాడాలని ఆ దుర్గామాతను స్త్రీలు వేడుకున్నారు కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు



ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన వైద్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య విభాగంలో వర్క్ చేస్తున్న డాక్టర్లు వివిధ క్యాదర్లో పనిచేస్తున్న సిబ్బంది వేతన సవరణ సవరణ కావాలని పిఆర్సీలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత పెంచాలని కోరుతూ జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.శాసనసభ్యులు మాట్లాడుతూనేషనల్ హెల్త్ మిషన్ అనేది ఒకప్పుడు యూపీ ప్రభుత్వ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా ఒక ప్రభుత్వ విధానం ఉండాలని దేశ ప్రజలందరికీ వైద్యం అందాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రారంభించింది...జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విషయంలో మీ వంతు సహకారం ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరికీ 1,2 తేదీల లోనే జీతాలు వస్తున్నాయని అన్నారు.. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగింది వాస్తవం అని అన్నారు.... జగిత్యాల నియోజకవర్గంలోనే అత్యధికంగా పల్లె దావకానాలు తీసుకురా



వడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితులలో ఆర్థిక ఇబ్బందులు ఎంతగా ఉన్నా మీ డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలను పరిష్కరించే విషయంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు...

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి

పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలనీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే ను జిల్లా లో ఘనంగా నిర్వహించారు. పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్, ఎస్పీ పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు.అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శ్రస్త్" చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు,సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాలు, ధైర్యసాహసాలు, విధి పట్ల అంకితభావం ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల రక్షణలో భాగంగా 1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా నేరాల నియంత్రణ, ఉగ్రవాదం, వామపక్ష తీవ్రవాదం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ, ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ప్రతి పోలీస్ సిబ్బంది కష్టపడి, ఎన్నో వ్యక్తిగత త్యాగాలు చేస్తూ ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని, వారి ఆశయాలకు అనుగుణంగా మరింత బాధ్యతాయుతంగా, వృత్తి నైపుణ్యంతో, మానవీయ దృక్పథంతో ప్రజలకు సేవలందించాలని పోలీస్ సిబ్బందికి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను కూడా స్మరించుకోవడం మన బాధ్యత అని తమ కుటుంబ సభ్యులను కోల్పోయినప్పటికీ ధైర్యంగా ముందుకు సాగుతున్న అమరవీరుల కుటుంబాల త్యాగం, సహనం, మనోధైర్యం ఎంతో గొప్పవని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తెలంగాణ పోలీస్ శాఖ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల త్యాగాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు, పోలీస్ స్టేషన్ల ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, అమరవీరుల కుటుంబ సభ్యులతో సమావేశాలు వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పోలీస్ శాఖకు, ప్రజలకు మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ధైర్యసాహసాలు, సేవాభావం, అంకితభావం జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రజల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు, సమాజ సేవకు పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పోలీసులు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ, పండుగలు, సెలవు రోజుల్లోనూ ప్రజల భద్రత కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీసులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. అమరవీరుల కుటుంబ సభ్యుల సంక్షేమం, పిల్లల విద్య, వారికి అందాల్సిన ప్రభుత్వ సహాయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. వారి సమస్యలను సానుభూతితో పరిశీలించి, పరిష్కారానికి కృషి చేయడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పారదర్శకత, జవాబుదారీతనం, మానవీయ దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అమరవీరుల ధైర్యసాహసాలు, త్యాగాలను మాటల్లోనే కాకుండా, వారి స్ఫూర్తితో నిజాయితీగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించడం ద్వారా గౌరవించాలని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు మరోసారి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డిఎస్పీ లు పురుషోత్తం రెడ్డి,రాములు,రవికుమార్,సి.ఐ లు ఎస్.ఐ లు, పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





చొప్పదండి వార్త





సర్‌కు వ్యతిరేకంగా జిల్లా కేంద్రం లో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి

రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు మేరుగు చంద్రయ్య...

అంతర్గాం, ప్రభాత వార్త : పెద్దపల్లి జిల్లా కేంద్రం లో ఈ నెల 23 న సర్ ప్రక్రియ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్త పిలుపులో భాగంగా తలపెట్టిన మహాధర్నా కు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ అనుబంధ రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు మేరుగు చంద్రయ్య పిలుపునిచ్చారు. బుధవారం రామగుండం మండల కేంద్రం లో రైతు కూలీ సంఘం సమావేశం నిర్వహించి ఈ మేరకు మాట్లాడారు. నరేంద్ర మోడీ నాయకత్వం లోని బీజేపీ సర్కార్ సర్ పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లను తొలగించి ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. సర్ కు వ్యతిరేకంగా ఢిల్లీ లో ప్రజాస్వామ్య బద్దంగా నిరసన తెలుపుతున్న మేధావులు, ఉద్యమకారులను అక్రమంగా అరెస్ట్ లు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వ చేతిలో కీలుబొమ్మగా మారి అక్రమంగా ఓట్ల తొలగింపుకు పాల్పడుతూ బీజేపీ కి వత్తాసు పలుకుతున్న కేంద్ర ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు.కార్యక్రమం లో న్యూ డెమోక్రసీ, రైతు కూలీ సంఘం నాయకులు గుండేటి మల్లేష్,తూళ్ళ గట్టయ్య, కొల్లూరి మల్లేష్, గుండు రాజయ్య, లింగంపల్లి శంకర్, సమ్మెట తిరుపతి, పాల్గొన్నారు..

మృతుడు రాజమోళికి నివాళులు ఆర్పించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పట్టణ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన సీనియర్ అసిస్టెంట్ శీలం ప్రవీణ్ తండ్రి రాజమోళి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట నాయకులు రంగు రాజయ్య హరి చరణ్ రావు కొలగని మధు తదితరులు ఉన్నారు.



పోలీస్ అమరవీరుల త్యాగాలు వృధా కావు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే
లింగంపేట స్మారక స్తూపం వద్ద ఘన నివాళులు
చందుర్తి: ప్రభాతవార్త





విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ వృధా కావని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు.చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శ్రస్త్" నిర్వహించి, మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన 154 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.....శాంతి భద్రతల పరిరక్షణకై సవాళ్లను ధీటుగా ఎదురించి, ప్రాణాలను సైతం త్యాగం చేసి, విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని అన్నారు. జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని, వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, విధి నిర్వహణలో భాగంగా ఎన్నో జఠిలమైన సవాళ్లు ఎదురవుతున్నా అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామని అన్నారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదన్నారు..ఈకార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు, సమస్యలను ఎస్పీ ఆరా తీశారు.వారు విన్నవించిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందజేశారు.పోలీస్ అమరవీరులను స్మరిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ, క్యాండిల్ ర్యాలీ, రన్, ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, ఫోటో, వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, చందుర్తి సి.ఐ రవీందర్. ఎస్సై రమేష్ జిల్లాలోని సిఐలు.ఆర్.ఐ లు,ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది. అమర వీరుల కుటుంబ సభ్యులు. పాల్గొన్నారు.

రుద్రంగి లో ఘనంగా దసరా వేడుకలు

హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

రుద్రంగి ప్రభాత వార్త :

దసరా పండుగ వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి లో మంగళవారం అత్యంత వైభవంగా, సాంప్రదాయ పద్ధతిలో జరిగింది. నవరాత్రోత్సవాల్లో భాగంగా పెద్ద సంఖ్యలో గ్రామస్థులు కదిలి వచ్చి జంబి చెట్టు కు ప్రత్యేక పూజలు చేసారు. సర్పంచ్ గండి నారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. దసర వేడుకలు ప్రశాంతంగా ముగిసాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మోతీరాం నాయక్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.దసర వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ప్రభుత్వ వేములవాడ నియోకవర్గ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ తన సొంత ఊరు రుద్రంగి దసర వేడుకలు జరుపుకున్నారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పల్లకిని పూర వీదుల గండా ఊరేగించగా స్వామి వారి పల్లకిని ఆది శ్రీనివాస్ బుజాన మోసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో



సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలను నింపాలని, జమ్మి ఆకుల బంగారు సంప్రదాయం మన మధ్య ప్రేమాభిమానాలను, ఐక్యతను మరింత పెంపొందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వేములవాడ నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసారు.

బెల్ట్ షాపులను మూసివేయాలి

చందుర్తి: ప్రభాతవార్త



చందుర్తి మండలంలో పలు గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని చందుర్తి మండలం రామన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య(ఆనంద్) అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులో నిర్వహించడంతో చాలామంది యువకులు మత్తుకు బానిస అవుతున్నారని. దీంతో వారి జీవితాలు బజారున పడుతున్నాయన్నారు. రాత్రి. పగలు అనే తేడా లేకుండా గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని వెంటనే వీటిని నివారించాలని మాజీ సర్పంచ్ అంజయ్య ఎక్సైజ్ అధికారులను కోరారు. కొన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు లైసెన్స్ మద్యం షాపులను తలపిస్తున్నాయని తెలిపారు. బెల్టు షాపులను మూసివేయాలని లేనిచో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో గౌడల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తాం

గౌడ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్



బోయిన్ పల్లి ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్రంలో గౌడ్ అన్నల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని సర్దార్ సర్వాయి పాపన్న ఇచ్చిన స్ఫూర్తితో గౌడ హక్కుల సాధనే ప్రధాన లక్ష్యంగా ముందుండి పనిచేస్తామని తెలంగాణ గౌడ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గౌడ సమస్యలపై త్వరలో అనేక కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఏ గౌడ్ అన్నకు అన్యాయం జరిగిన గౌడ రక్షణ సమితి ముందుంటుందని తెలిపారు. త్వరలో అన్ని జిల్లా కమిటీలు వేస్తామని ఆసక్తి ఉన్నవాళ్లు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ రక్షణ సమితి నాయకులు నాగుల సాంబయ్య గౌడ్ , బత్తిని అనిల్ గౌడ్, తాళ్లపల్లి గణేష్ గౌడ్, రాజు గౌడ్, మహేష్ గౌడ్, శ్రేయాస్ తదితరులు పాల్గొన్నారు

వేములవాడ వార్త

బూరుగు పల్లి లో ఘనంగా దసరా వేడుకలు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామంలో ఘనంగా దసరా వేడుకలు జరిగాయి.ప్రశాంతమైన వాతావరణంలో దసరా వేడుకలు గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్,ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య,వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్,వార్డు సభ్యులు పెరుక గౌతమీ మహేష్, అక్కరాజు తిరుపతి,మ్యాన వర్షిత వెంకటేష్, కొలుపుల మల్లేశం, కల్లేపల్లి మమత, బరిగే రాధా రమేష్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ

చందుర్తి : ప్రభాత వార్త

దసరా ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ఆలయం నుండి జంబి చెట్టు వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లి జమ్మి చెట్టుకు శమీ పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కటకం మల్లేశం వార్డు సభ్యులు లింగంపల్లి బాబు. కుమ్మరి దయాకర్ ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండ లక్ష్మణ్ నాయకులు ఎనుగుల లచ్చిరెడ్డి. కటకం చంద్రయ్య. గడ్డం రవీందర్ రెడ్డి. మల్యాల గంగ నర్సయ్య ఆలయ అర్చకులు శ్రీకాంత చార్యులు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



నూతన కమిటీ నియామకం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని విలాసాగర్ గ్రామానికి చెందిన బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ ను జాతీయ మానవ హక్కుల కమిటీ ఉపాధ్యక్షులుగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా నమ్మకం తో అవకాశం ఇచ్చిన జాతీయ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

నిలోజి పల్లిలో ఘనంగా శ్రీరామచంద్రుని ఊరేగింపు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని నీలోజీ పల్లి గ్రామంలో ఘనంగా శ్రీరామచంద్రుని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ శ్రీరామచంద్రుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులతో పాటు ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఏఎల్‌పీ గనిలో ప్రమాదం కార్మికుడి కుడిచేతి ఫ్రాక్చర్

79 డిప్టిక్ట్‌లో రూఫ్ బోల్టింగ్ పనులు చేస్తుండగా ఘట

రామగిరి ప్రభాతవార్త

ఏఎల్‌పీ గనిలో రూఫ్ బోల్టింగ్ పనులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఓ కార్మికుడు గాయపడ్డాడు. బుధవారం 79 డిప్టిక్ట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. రూఫ్ బోల్టింగ్ పనుల్లో నిమగ్నమైన జనరల్ అసిస్టెంట్ కార్మికుడు ఆకుల రాజయ్య చేతికి ధరించిన గ్లోవ్ డ్రిల్లింగ్ రాడ్‌లో చిక్కుకోవడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆయన కుడిచేతి మణికట్టు ఎముకకు ఫ్రాక్చర్ కాగా,ప్రమాదం జరిగిన వెంటనే రాజయ్య ను గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ కి తరలించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించారు.గనుల్లో యంత్రాల వద్ద



పనిచేసే సమయంలో భద్రతా నిబంధనలు, రక్షణ పరికరాల వినియోగంపై మరింత అప్రమత్తత అవసరమని ఈ ఘటన గుర్తుచేస్తోంది.

ఆదివారహస్వామిని దర్శించుకున్న జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్

రామగిరి ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివరాహస్వామి ఆలయాన్ని పెద్దపల్లి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొణికెన రవి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ డైరెక్టర్లు బూస శ్రీనివాస్ గౌడ్, చాట్ల రాయమల్లు, కొంతం శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు వరప్రసాదాచార్యులు ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ డైరెక్టర్లు ఆలయ చారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక ప్రాధాన్యత, ప్రత్యేకతలను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు వివరించారు. ఆదివరాహస్వామి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించే పవిత్ర క్షేత్రమని పేర్కొన్నారు. ఆలయ విశిష్టతను తెలుసుకున్న దొణికెన రవి సంతోషం వ్యక్తం చేశారు



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ వెంటనే చెల్లించాలి

బిజెపి సీనియర్ నాయకుడు శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే బోనస్ చెల్లించాలని బిజెపి సీనియర్ నాయకుడు మోల్మూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 చొప్పున బోనస్ ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించడం జరిగిందని కానీ యజమాన్యం ఇంతవరకు కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ అందించలేని పండుగ పూట కార్మికుల ఖాతాల్లో ఆ డబ్బు జమ కాలేదని పండుగ రోజుల్లో పస్తులు ఉంచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వెంటనే సింగరేణి వ్యాప్తంగా ఉన్న సుమారు 40 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు ప్రకటించిన రూ.5,500 వెంటనే



చెల్లించాలన్నారు. ప్రకటనలతో ప్రచారం చేసి, అమలుకు ఆలస్యం చేయడం అన్యాయమని సింగరేణి లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ కూడా ఉందని వారికి వారి హక్కు వెంటనే అందించాలనిప్రభుత్వం వెంటనే చెల్లింపు ఉత్తర్వులు జారీ చేసి, కాంట్రాక్టర్ల ద్వారా అన్ని కార్మికుల బ్యాంకు ఖాతాల్లో రూ.5,500 జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి

డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు

రామగిరి ప్రభాతవార్త

నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.వారు బుధవారం సింగరేణి అడ్రియాల లాంగ్ వాల్, ఓసిపి2 ఉపరితల గనులను సందర్శించి, నడుస్తున్న పనులను పరిశీలించారు.వారికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు స్వాగతం పలికారు. అనంతరం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి తీసుకుంటున్న చర్యల గురించి వారికి వివరించారు. ముందుగా అడ్రియాల లాంగ్ వాల్ గని లోపలికి వెళ్లి నడుస్తున్న పనులను పరిశీలించారు. తదుపరి ఓసిపి 2 ఉపరితల గని లోకి వెళ్లి యంత్రాల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జి. యం కార్యాలయంలో రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి భద్రత, ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా



మొదలగు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ గారు మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలనుపూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను, ప్రణాళికను రూపొందించుకోవాలని, బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ ఎస్వోటుజిఎం,యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫ్యాటింగ్, కె.జనార్దన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.లక్ష్మీ నారాయణ, విభాగాదిపతులు బి.టి.మురళీ కృష్ణ, అఫ్సర్ పాషా, కె.ఐలయ్య, ఆసిఫ్ యాసిన్, మనోజ్ కుమార్, మేనేజర్ భరత్ కుమార్, లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల మహిషాసుర దహనంలో వినూత్న ప్రదర్శన.. బొద్దింకలతో వ్యంగ్య సందేశం

జగిత్యాల అర్బన్‌ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా కేంద్రంలోని చారిత్రాత్మక జమ్మిగద్దె వద్ద నిర్వహించిన మహిషాసుర దహన కార్యక్రమంలో ఓ వినూత్న ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజయదశమి వేడుకల్లో భాగంగా కనకదుర్గ సేవా సమితి మహిషాసురుడి చేతిలో బొద్దింకను ఉంచి వ్యంగ్యంగా ఓ ప్రత్యేక సందేశాన్ని ప్రదర్శించింది.బొద్దింకల వంటి వ్యక్తులను నమ్మకండి అంటూ ప్రదర్శించిన ఈ సందేశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దేశవ్యాప్తంగా కాక్రోజ్ జనతా పార్టీ పేరుతో జరుగుతున్న నిరసన కార్యక్రమాల నేపథ్యంలో ఈ



ప్రదర్శనకు ప్రాధాన్యత ఏర్పడింది. విజయదశమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ వినూత్న ప్రదర్శన ప్రజల దృష్టిని ఆకర్షించింది.జగిత్యాల జమ్మిగద్దె వద్ద జరిగిన ఈ కార్యక్రమం పండుగ సందడిలో ప్రత్యేక చర్చకు దారితీసింది.



మంథని లో పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు



అమరవీరులకు నివాళులు

మంథని రూరల్ ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మంథని పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. మంథని పట్టణంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద పూలతో నివాళులు అర్పించారు. అధికారులు అమరవీరులకు సెల్యూట్ చేసి, వారి త్యాగాన్ని స్మరించుకున్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో, శాంతిభద్రతల నిర్వహణలో పోలీస్ అమరవీరులు చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం మంథని ఎస్ ఐ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. వేదిక వద్ద పోలీస్ స్మారక దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసే బ్యానర్‌ను ప్రదర్శించారు.అమరవీరుల ఆదర్శాలను పాటిస్తూ, ధైర్యంతో, నిజాయితీతో ప్రజా సేవలో విధులు నిర్వర్తిస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు.

మంథనిలో విశ్వ హిందూ పరిషత్ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆయుధపూజ



మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని గాంధీ చౌక్‌లో ఉన్న శ్రీ కనకదుర్గామాత విగ్రహ ప్రాంగణంలో మంగళవారం విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆయుధపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుధపూజ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆయుధపూజ అనేది శక్తి, ధైర్యం, క్రమశిక్షణ, ధర్మరక్షణకు ప్రతీక అని తెలిపారు. హిందూ ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువతలో దేశభక్తి, సేవాభావం, ధర్మంపై అవగాహన పెంపొందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, మంథని ప్రఖండ అధ్యక్షుడు రావులసతీష్, ధర్మ జాగరణ ప్రముఖ్ కనుకుంట్ల స్వామి, కార్యదర్శి నామిని నగేష్, సత్సంగ్ ప్రముఖ్ కొమురవెల్లి హరీష్, భజరంగ్‌దళ్ సంయోజక్ నరేడ్ల రాజేష్, సహ సంయోజకులు. బోగేసందీప్.జెంబోజు సాయి. ప్రచారక్ తూర్పటి రాము, మందిర్ ప్రముఖ్ మెడగొని రాజమోళి, భజరంగ్‌దళ్ సభ్యులు తాటిరాముతో పాటు మంత్రపురి హిందూబంధువులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిని పరమార్శించిన మాజీ ఎమ్మెల్యే

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంగళవారం పోతరాజు సమ్మయ్య తల్లి వెంకటమ్మ మృతి చెందగా, పుట్ట మధుకర్ ఆమె పార్థివ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాశ్, లక్కాకుల నాగరాజు, గంధం ఆంజనేయులు, రవీందర్, తదితరులు ఉన్నారు.

ధర్మపురిలో వైభవంగా దసరా వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం దసరా పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా,భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు.సాయంత్రం వేళలో స్వామి వార్ల ఉత్సవ మూర్తులను మంగళవాయిద్యాల నడుమ దేవాలయం నుండి స్థానిక జంబిగద్దె వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్కడ జమ్మిచెట్టు కింద ఉత్సవమూర్తులను ఆసీనులను చేయగా,వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్ ్మణ్ కుమార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయుధ పూజలో భాగంగా స్థానిక సీఐ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తుపాకులతో గాలిలోకి కాల్పులు జరిపారు.అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించి, ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. మార్గమధ్యంలో బస్టాండ్ సమీపంలో రావనసూరుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. స్వామివార్ల ఉత్సవ మూర్తులు ఆలయానికి చేరుకున్న తర్వాత పెద్ద సంఖ్యలో భక్తులు మరోసారి దర్శనానికి తరలివచ్చారు. అలాగే ఒకరికి ఒకరు



షమీ ఆకును అందిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఉదయం నుంచి రాత్రి వరకు పండగ వేడుకల్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్షి ్మ, దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల కు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత శోభయాఘ్రనంగా దసరా వేడుకలు

. గ్రామగ్రామాన భక్తుల సందడి

గొల్లపల్లి, ప్రభాతవార్త



:గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు రాఘవపట్నం, మల్లన్నపేట, చందోలి, బొంకూర్, శ్రీరాములపల్లె, భీమ్ రాజు పల్లి, వెలుగుమట్ల తదితర గ్రామాల్లో విజయదశమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు విశేష పూజలందుకున్న దుర్గామాత విగ్రహాలకు విజయదశమి పర్వదినాన వైభవంగా శోభయాత్ర నిర్వహించారు.భక్తుల జయజయధ్వానాలు, మంగళవాయిద్యాల నడుమ సాగిన శోభయాత్రలు కనులపండువగా నిలిచాయి. మహిళలు ఆటపాటలు, నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాఘవపట్నంలో చిన్నారులు వివిధ దేవతల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శోభయాత్రలు ముగిసిన అనంతరం దుర్గామాత విగ్రహాలను సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు.పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూదసరా పర్వదినాన్ని పురస్కరించుకుని గొల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో



ఆయుధపూజ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో గ్రామ నడిబొడ్డున ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం గుమ్మడికాయలు పగలగొట్టి సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం జమ్మి చెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకులను బంగారంగా భావిస్తూ ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మండలవ్యాప్తంగా దసరా వేడుకలు, దుర్గామాత నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, దుర్గామాత ఉత్సవ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన వాసవి మాత శరన్నవరాత్రి ఉత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త

:దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని వైశ్య సంఘ భవనంలో ఉన్న వాసవి మాత ఆలయంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా ముగిశాయి. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా తొలిరోజు వాసవి మాత ఉత్సవ విగ్రహంతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి నవరాత్రి వేడుకలను ప్రారంభించారు.ఉత్సవాల చివరి రోజైన మంగళవారం అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పండ్లతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి చెట్టుకు పూజలు చేసి, ఒకరికొకరు జమ్మి ఆకులను ఇచ్చిపుచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.తొమ్మిది రోజులపాటు నిర్వహించిన ఉత్సవాల్లో వైశ్య సంఘ సభ్యులకు ప్రతిరోజూ



అన్నప్రసాదంతో పాటు సాయంత్రం అల్పాహారం అందించారు. భక్తుల సహకారంతో నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం మండల ,పట్టణ కమిటీ సభ్యులు,వాసవి మాత ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

ధర్మపురి, ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని సీఐ ఎ. రామ్ నర్సింహారెడ్డి అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని శాంతి స్థూపం వద్ద బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. గతంలో నక్సలైట్ల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన కోమల్ రెడ్డి, శ్రీనివాస్, ప్రకాష్, రాజయ్య, శ్రీనివాస్‌లకు ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం కృషి



చేస్తున్నారని, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్సైలు సధాకర్, రవీందర్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

మార్కండేయ ఆలయ నిర్మాణానికి భోజేందర్ రెడ్డి రూ.లక్ష విరాళం



గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని శంకర్రావుపేట గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణానికి సామాజిక సేవకులు ఎడమల భోజేందర్ రెడ్డి రూ.లక్ష విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా భోజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక విలువలు, భక్తిభావం పెంపొందడంతో పాటు సమాజంలో ఐక్యత, సాంస్కృతిక సంప్రదాయాలు బలోపేతమవుతాయని పేర్కొన్నారు. శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు.అనంతరం పద్మశాలి సంఘం సభ్యులు భోజేందర్ రెడ్డికి శ్రీ భక్త మార్కండేయ స్వామి చిత్రపటాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



గొల్లపల్లి, ప్రభాతవార్త:

అనారోగ్యం, ఇతర కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన గడ్డం గంగారం గౌడ్, అగ్గిమల గ్రామానికి చెందిన కొక్కు శంకరయ్య అనారోగ్యం, ఇతర కారణాలతో ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్, మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి,బలభక్తుల కిషన్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి ,సర్పంచ్ నవ్వ అంజన్న, నాయకులు బోయపోతు గంగాధర్, కోమల్ల జలంధర్, ఎరవేని కన్ను, ఖంపెల్లి హనుమాన్లు, మ్యాకల లింగారెడ్డి, సామల వీరస్వామి, భోజనపు శ్రీనివాస్, జనప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నృసింహాలయాన్ని దర్శించుకున్న సినీ నిర్మాత దిల్ రాజు



ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయాన్ని ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు బుధవారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం అందించగా, దేవస్థానం తరఫున సూపరింటెండెంట్ అల్వాల శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు.

గల్ఫ్ కార్మికుడి బంగారం కోసం న్యాయపోరాటం..

ఏడాది తర్వాత విజయం దుబాయ్‌లో కష్టపడి కొనుగోలు చేసిన అరకిలో బంగారం స్వాధీనం..

న్యాయవాదులకు బాధిత కుటుంబం సత్కారం



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: ఎడారి దేశంలో చెమటోడ్చి సంపాదించిన సొమ్ముతో కొనుగోలు చేసిన అరకిలో బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకోవడంతో ఆందోళనకు గురైన ఓ గల్ఫ్ కార్మికుడికి ఏడాది తర్వాత న్యాయం లభించింది. న్యాయపోరాటం ద్వారా బంగారాన్ని తిరిగి పొందడంతో బాధిత కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెల్లుల గ్రామానికి చెందిన సుద్దాల రాజ గంగారం అలియాస్ లాడెన్ గత రెండు దశాబ్దాలుగా దుబాయ్‌లో గల్ఫ్ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ అవసరాలు, కుమార్తె వివాహం కోసం కష్టపడి సంపాదించిన డబ్బుతో దుబాయ్‌లో అరకిలో బంగారం కొనుగోలు చేశారు. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు గత ఏడాది మార్చి 19న దుబాయ్ నుంచి హైదరాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న గంగారంను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఆయన వద్ద ఉన్న బంగారాన్ని గుర్తించి, దాని వివరాలపై విచారించారు. అధికారులకు ఆయన ఇచ్చిన సమాధానాలతో సంతృప్తి చెందకపోవడంతో బంగారాన్ని స్వాధీనం చేసుకుని హైకోర్టులో జమ చేశారు. దీంతో ఆందోళనకు గురైన గంగారం సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్‌ను ఆశ్రయించారు. ఆయన ఈ వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి న్యాయపోరాటం సాగించారు. సుమారు ఏడాది పాటు కొనసాగిన కేసులో ఇటీవల అనుకూల ఫలితం సాధించి, బంగారాన్ని తిరిగి పొందేందుకు మార్గం సుగమం చేశారు. బంగారం బాధితులకు అందడంతో గంగారం కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం బాధిత కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మెట్‌పల్లిలోని సుప్రీంకోర్టు న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి కరంచంద్ నివాసానికి వెళ్లి ఆయనతో పాటు కొమిరెడ్డి విజయ్ ఆజాద్‌ను కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుద్దాల వెంకటనారాయణ గౌడ్, గుగ్గిళ్ల శేఖర్ గౌడ్, కోటగిరి వినయ్ గౌడ్, కామాటి అంజయ్య, పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, గోపనవేని తిరుపతి యాదవ్, ఆకుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



కొండగట్టులో వైభవంగా దసరా వేడుకలు

మల్యాల ,ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో విజయదశమి వేడుకలను ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్సీ వెంకట్ లు ఆలయానికి వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, అంతేకాకుండా, హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తీక్ కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఇదిలా ఉండగా, కొండగట్టు ఆలయ ఆచారం ప్రకారం దసరా సందర్భంగా శ్రీ స్వామివారినీ పల్లకిలో ముత్యంపేట గ్రామంలో షావా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో సర్పంచ్, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు,



అలాయ్ బలాయ్‌కు మంత్రి వివేక్‌కు ఆహ్వానం

ఈ నెల 25న గోదావరిఖనిలో కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త: రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి అలాయ్ బలాయ్ కార్యక్రమానికి నిర్వాహకులు ఆహ్వానం అందజేశారు. ఈ నెల 25వ తేదీ ఆదివారం గోదావరిఖనిలోని సిరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరారు.సామాజిక ఐక్యవేదిక కన్వీనర్, అలాయ్ బలాయ్ వ్యవస్థాపక చైర్మన్ క్యాతం వెంకటరమణతోపాటు ఆహ్వాన సమితి అధ్యక్షుడు ముడత నపల్లి సారయ్య, ముఖ్య సలహాదారు బండారి రాజమల్లు, ప్రధాన కార్యదర్శి రెడ్డి భాస్కర్ మంత్రిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.

దేశ ప్రజలకు ఎప్పటికీ పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.. అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఘనంగా నివాళులు





పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీసు అమరవీరుల త్యాగాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యతని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద బుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గత ఏడాది నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 154 మంది పోలీసు అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్ చదివి వినిపించారు. కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, సింగరేణి ఆర్జీ 1 జీఎం లలిత్ కుమార్, పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు స్థూపం వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం ఆర్ ఐ శేఖర్ ఆధ్వర్యంలో సాయుధ పోలీసులు శోకశస్త్రం నిర్వహించగా, అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు 2 నిమిషాలు మౌనం పాటించారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో సరిహద్దు పర్యవేక్షణలో ఉన్న సీ ఆర్ పీ ఎఫ్ బృందంపై చైనా బలగాలు దాడి చేయగా, జవాన్లు ధైర్యంగా పోరాడి ప్రాణత్యాగం చేశారని కమిషనర్ గుర్తుచేశారు. వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిబద్ధత, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటూ ముందుండాలని పేర్కొంటూ అమరవీరులందరికీ హృదయ పూర్వక నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీ రవీందర్,ఏవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు,వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఆర్ ఐలు, ఆర్ ఎస్ ఐలు,సీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ, ఏఆర్ సిబ్బంది, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దివంగత ఈ పోలీస్ అధికారి..

ఆనాడు.. కరీంనగర్ పులిబిడ్డ..

శాంతిభద్రతల పరిరక్షణ.. ఆయన కర్తవ్యం..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: పోలీస్ శాఖలో.. ఎందరో ఉన్నతాధికారులు నాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మొదలుకుని, నేటి కొత్త జిల్లా వరకు ఐపిఎస్ అధికారులు వస్తుంటారు.. పోతుంటారు.. అలాంటిది 1997 ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు సంవత్సరాల పైచిలుకు తన వృత్తిని సామాజిక బాధ్యతగా స్వీకరించి ఇండియన్ పోలీస్ సర్వీస్ నియమ నిబంధనలకు లోబడి ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయంగా తాను పనిచేసి.. తన సిబ్బందిని చక్కటి క్రమశిక్షణ అంతకుమించిన ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చి పాత కరీంనగర్ జిల్లా పరిధిలో ఆనాడు మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఈ జిల్లా పరిధిలో విరాజిల్లుతున్న మావోయిస్టుల కార్యాకలాపాలపై ఆయన ఉక్కుపాదం మోపారు. దానితో ఆనాడు మావోయిస్టు రాష్ట్ర కమిటీ ఉద్యమానికి హానీ చేస్తున్నాడన్న తలంపుతో ఐపిఎస్ అధికారి ఉమేష్ చంద్రను హిట్ లిస్టులో పేరు నమోదు చేసి నలుగురు సభ్యులు కల్గిన యాక్షన్ టీంను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి అప్పటి రాష్ట్ర కమిటీ ఆదేశాలు జారి చేయడంతో చాపకింద నీరులాగా ఉమేష్ చంద్రను అంతమొందించేందుకు అప్పటి మావోయిస్టు పార్టీ ఆయన కదలికలపై నిఘా ఏర్పాటు చేసింది. కరీంనగర్ జిల్లా పరిధిలో హుజురాబాద్ సబ్ డివిజన్ ప్రాంతంలో జమ్మికుంట మండలంలోని బిజిగిరీషరీఫ్ పరివాహక ప్రాంతం ఆనాడు, ఈనాడు ఉద్యమ పార్టీల నేతలు రాకపోకలు నిర్వహించుకునేందుకు రామభద్ర వంతెన.. నగరం, నాగారం ఆనుకుని ఉన్న అవతలి ఒడ్డున్న మీర్జాంపేట, ఇవతలి ఒడ్డున ఎంపేడు ప్రాంతాలకు ఉత్తర జిల్లాలకు చెందిన మావోయిస్టు ఆగ్రనేతలు కార్యకలాపాలు ఆనాడు చురుకుగా కొనసాగుతున్నాయని, ఈ ప్రాంతంలో జిల్లాల నేతలు రాష్ట్ర స్థాయి నేతలతో సమావేశం అవుతున్నారని పక్కా సమాచారం తెలుసుకున్న అప్పటి పోలీస్ బాస్ ఉమేష్ చంద్ర హుజురాబాద్ ప్రాంతంపై డేగా కన్నుతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. ఆ దశలో జిల్లా స్థాయి, మావోయిస్టు నేతలు ఎదురు కాల్పుల్లో చాలా మంది మృతి చెందారు. మావోయిస్టుల కార్యకలాపాలను పూర్తి స్థాయిలో అరికట్టాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను నిక్కచ్చితంగా అమలుచేసిన పోలీస్ అధికారి ఉమేష్ చంద్ర కావడంతో ఆయనను మావోయిస్టు పార్టీ పూర్తి స్థాయిలో టార్గెట్ చేసింది. ఉమేష్ చంద్ర పనిచేసిన కాలంలో పోలీస్ అధికారులు ఇచ్చిన సామాచారాన్ని పరిగణలోకి తీసుకుని అదే సమాచారాన్ని ప్రజలతో.. ప్రజాసంబందాలు కల్గిన సామాజిక నేతల సహాకారంతో ఒకటికి రెండు సార్లు పున: పరిశీలన చేసి ఆయన చట్టపరమైన చర్యలకు శ్రీకారం చుట్టడంతో 97, 98, 99 దశక కాలంలో పాత జిల్లాల పరిధిలో పేరు సంపాదించారు. ఇక్కడి నుండి బదిలీపై వెళ్లిన తర్వాత సురేంద్ర బాబు ఎస్పిగా రావడంతో ఉమేష్ చంద్ర చేసిన పనులను ఆయన ముందు ప్రజలు గుర్తుచేసే వారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని జమ్మికుంటకు వచ్చినప్పుడు పోలీస్ సిబ్బంది స్థానిక విలేకరులతో కలిసి నగరం, నాగారం వాగు పరివాహక ప్రాంతాన్ని అయన స్వయంగా పరిశీలించారు. ఆయన జిల్లాలో ప్రజల పక్షపాతవాదిగా అలుపెరుగని పులిబిడ్డగా ఈ జిల్లాలో పేరు సాధించుకున్నారు. 1999 సెప్టెంబర్ 4వ తేదిన హైద్రాబాద్‌లోని ఎస్సార్ నగర్‌లో నక్సలైట్‌లు జరిపిన కాల్పుల్లో పోలీస్ అధికారి ఉమేష్ చంద్ర మృతి చెందారు. బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, పోలీస్ యంత్రాంగంతో పాటు ప్రజలు ఆయన సేవలను స్మరించుకున్నారు.

